
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 88 హైదరాబాద్ సోమవారం 21 - 11 - 2023 పేజీలు : 08 వెల : 04




# వారంతా జైలుకే

## కీలక హామీలు ప్రకటించిన అమిత్ షా

- బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని, ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నాం
- సర్దార్ వల్లభాయ్ పటేల్ వల్లే తెలంగాణ విముక్తమైంది
- జనగామకు ఇచ్చిన హామీలను అధికార పార్టీ నెరవేర్చలేదని విమర్శలు
- కేసీఆర్ ప్రభుత్వం అవినీతిమయమైందని ఆరోపణలు
- ఈసారి మూడుసార్లు దీపావళి పండుగ
- పసుపు బోర్డుతో ఓసారి. అసెంబ్లీ ఫలితాలు వచ్చాక మరోసారి దీపావళి
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీసీలను మోసం చేశాయని విమర్శలు
- కోరుట్లలో అమిత్ షా

తెలంగాణ వీణ, కరీంనగర్: ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ ఐదో స్థానానికి చేరిందని కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా తెలిపారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి, కోరుట్ల, జనగామ జిల్లాలో ఆయన సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభల్లో అమిత్ షా ప్రసంగిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. వల్లభాయ్ పటేల్ కృషి వల్లే రజాకార్ల నుంచి తెలంగాణ విముక్తి పొందిందని అమిత్ షా గుర్తు చేశారు. ఓవైసీకి భయపడే కేసీఆర్ విమోచన దినోత్సవాలు జరపడం లేదని ఆయన ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం రాగానే విమోచన దినోత్సవాలను అధికారికంగా జరుపుతామని హామీ ఇచ్చారు. బైరాన్‌పల్లిలో అమరవీరుల కోసం స్మారక స్తూపం నిర్మిస్తామని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కుటుంబ పార్టీలన్న అమిత్ షా.. బీజేపీ ప్రజల పార్టీ అని చెప్పారు. మోడీ హయాంలో దేశ ఖ్యాతి విశ్వవ్యాప్తమైందని అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. మోడీ కొత్త పార్లమెంట్ నిర్మించి దేశం గర్వించేలా చేశారని కొనియాడారు. రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం రాగానే బీసీ వ్యక్తిని సీఎం చేస్తామని అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు. అవినీతిలో కేసీఆర్ పాలన అగ్రస్థానంలో ఉందని మండిపడ్డారు. కాళేశ్వరం, మిషన్ భగీరథలో భారీ అవినీతి జరిగిందని అమిత్ షా ఆరోపించారు. రాజ్యాంగ విరుద్ధమైన

మిగతా 2లో..






2లో..

## కేసీఆర్‌కు మళ్లీ అవకాశమిస్తే ప్రగతి భవన్ ఫామ్‌హౌస్‌కే పరిమితం

నాగర్ కర్నూలు జిల్లాలో ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారం
కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లేనన్న ఈటల
కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులకు కూడా మాట్లాడే అవకాశం లేదు : ఈటల విమర్శలు



## ఏ మ్యానిఫెస్టోల్లో ఏముంది?

### ఆకర్షణీయంగా కాంగ్రెస్ మేనిఫెస్టో

### ఇదీ బీజేపీ మేనిఫెస్టో..



- మహిళలకు పది లక్షల ఉద్యోగాలు
- రైతే రాజు? అన్నదాతలకు అందలం
- విద్యాశ్రీ? నాణ్యమైన విద్య
- ప్రజలందరికీ సుపరిపాలన? సమర్థవంతమైన పాలన
- యువశక్తి?ఉపాధి
- వారసత్వం?సంస్కృతి చరిత్ర
- సంపూర్ణ వికాసం? పరిశ్రమలు, మౌలిక వసతులు
- నారీశక్తి? మహిళల నేతృత్వంలో అభివృద్ధి
- వైద్యశ్రీ? నాణ్యమైన వైద్యసంరక్షణ
- వెనుకబడిన వర్గాల సాధికారికత?
- అందరికీ చట్టం సమానంగా వర్తింపు కూడు?గూడు ఆహార నివాస భద్రత. అంశాలను చేర్పింది

2లో..



# కాంగ్రెస్‌పై కేసీఆర్ ఫైర్

### భూమాతానా? భూమేత నా?

- కాంగ్రెస్ పాలన బాగుంటే తెలుగుదేశం పార్టీ ఎందుకు పుట్టేది?
- కేసీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు
- ట్రాఫిక్ పోలీసులకు వేతనంతో 30 శాతం అలవెన్స్‌లు ఇస్తున్నామన్న కేసీఆర్
- ఆటో డ్రైవర్లకు శుభవార్త చెప్పిన ముఖ్యమంత్రి
- మూడోసారి అధికారంలోకి రాగానే ఫిట్‌నెస్ ఛార్జీ, సర్టిఫికెట్ ఖర్చులు మాఫీ చేస్తామని ప్రకటన
- ఇందిరాగాంధీ హయాంలో ఆకలి చావులు తప్ప ఇంకేమీ లేవన్న కేసీఆర్
- ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చి కిలో బియ్యం రూ.2కు ఇచ్చారని వ్యాఖ్య

తెలంగాణ వీణ, నల్గొండ/కరీంనగర్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న క్రమంలో సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సుడిగాలి ప్రచారం చేస్తున్నారు. ఒకే రోజులో మూడు నాలుగు నియోజకవర్గాల్లో పర్యటిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచిస్తున్నారు. సోమవారం ఉమ్మడి కరీంనగర్, నల్గొండ జిల్లాల్లోని పలు నియోజకవర్గాల్లో నిర్వహించి ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొని ప్రసంగించారు. ory=2.మానకొండూరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ మేనిఫెస్టోపై సెటైర్లు వేశారు. ధరణిని తీసేసి 'భూమాత' పెడతామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. అది భూమాతానా?.. భూమేత నా? అని విమర్శించారు. అధికారంలోకి వస్తే మూడే గంటలు కరెంట్ ఇస్తమని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కర్ణాటకలో 20 గంటల కరెంట్ ఇస్తమని నరికారు.. కానీ 3 గంటలే ఇస్తున్నారని మండిపడ్డారు. అందుకే తెలంగాణ ప్రజలు ఆలోచించి ఓటు



# 625 కోట్లు దాటిన సీజ్ అమౌంట్

- 6 వాహనాల్లో పట్టుబడిన రూ.7.40 కోట్ల నగదు
- పోలీసులు దర్యాప్తు ముమ్మరం
- ఇప్పటికే ఈ కేసులో పోలీసులు 10 మందికి 41ఏ నోటీసులు జారీ

2లో..

## కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- కేసీఆర్ అధికారంలోకి వచ్చాక. వారి కుటుంబం మాత్రమే బాగుపడింది
- 1994 నుంచి ఏ ఎన్నికల్లోనూ అలా జరగలేదు
- నర్సాపూర్ కాంగ్రెస్ విజయభేరి సభలో పాల్గొన్న రేవంత్ రెడ్డి
- నిరుద్యోగంలో తెలంగాణ మొదటిస్థానంలో నిలిచింది
- ఈ ఎన్నికల్లో 80-85 సీట్లలో గెలవబోతున్నాం
- కాంగ్రెస్ పాలనలో నిర్బంధాలు ఉండబోవని స్పష్టీకరణ
- ప్రగతి భవన్ పేరును బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రజాపాలన భవన్‌గా పేరు మార్చుతాం
- రేవంత్ రెడ్డి


2లో..



2లో..

# దారిద్ర్యానికి నేస్తం హస్తం

- యాదాద్రిపైకి ఆటోలను అనుమతిస్తాం
- కొందరికి అన్యాయం జరిగింది వాస్తవమే
- యాదాద్రి రోడ్ షోలో మంత్రి కేటీఆర్



# 25న పవన్ ప్రచారం

హైదరాబాద్, నవంబర్ 20, (న్యూస్ పల్స్) 25న జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ వికారాబాద్ జిల్లాలో ఎన్నికల ప్రచారం చేయబోతున్నారు. బీజేపీ` జనసేన ఉమ్మడి అభ్యర్థి నేమూరి శంకర్ గౌడ్ తరపున జనసేన అధినేత వికారాబాద్ జిల్లాలోని తాండూరు నియోజకవర్గంలో ప్రచారం చేయనున్నారు. తాండూరు పట్టణంలోని ఇందిరా చౌక్ లో బీజేపీ`జనసేన నిర్వహించే బహిరంగ సభ కోసం ఏర్పాటు చేయనున్నట్లు ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ గౌడ్ పేర్కొన్నారు. ముఖ్యంగా, తాండూర్ లో ఉన్న యువతకు కావాల్సిన పలు రకాల అంశాలను ఈ సభలో పవన్ కళ్యాణ్ తెలియజేయనున్నారు.ఉన్న నాయకులు తాండూర్ నియోజకవర్గానికి చేసింది ఏమి లేదని చాలా మంది యువత ఉద్యోగాలు లేక, నిరుద్యోగులుగా మిగిలి పోవడమే కాకుండా తాండూర్ ప్రాంతాల్లోని కర్మాగారాలలో రోజువారి కూలీలుగా పనిచేయడం జరుగుతుందని బీజేపీ` జనసేన ఎమ్మెల్యే

మిగతా 2లో..

## కేసీఆర్‌కు మళ్లీ అవకాశమిస్తే ప్రగతి భవన్, ఫామ్‌హౌస్‌కే పరిమితం

తెలంగాణ వీణ, కోరుట్ల : కేసీఆర్‌కు మళ్లీ అవకాశం ఇస్తే ఎప్పటిలాగే ప్రగతి భవన్, ఫామ్ హౌస్‌కే పరిమితమవుతారని బీజేపీ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. నాగర్ కర్నూలు జిల్లాలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లే అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి వృథా చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులకు కూడా మాట్లాడే అవకాశం లేదన్నారు. దళిత ముఖ్యమంత్రి, రేషన్ కార్డులు, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం అని చెప్పిన ముఖ్యమంత్రి ఏ హామీలనూ నెరవేర్చలేదన్నారు.

## 25న పవన్ ప్రచారం

మొదటిపేజీ తరువాయి..
అభ్యర్థి శంకర్ గౌడ్ అన్నారు. అంతే కాకుండా జనసేన అభ్యర్థిని గెలిపించినట్లైతే.. తాండూర్ ప్రాంతానికి చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలను పవన్ కళ్యాణ్ ఈ బహిరంగ సభలో చెప్పబోతున్నారు అని ఆయన పేర్కొన్నారు. కల్లబొల్లి మాటలు చెబుతూ తాండూర్ ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని జనసేనకు ఒక్క సారి అవకాశం ఇస్తే తాండూరు దిశా మార్చి చూపిస్తానని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేమురి శంకర్ గౌడ్ తెలిపారు.

## 625 కోట్లు దాటిన సీజ్ అమౌంట్

తెలంగాణ వీణ, హైదరాబాద్ : హైదరాబాద్ నగర శివారు అప్పా జంక్షన్ వద్ద శనివారం 6 వాహనాల్లో పట్టుబడిన రూ.7.40 కోట్ల నగదుకు సంబంధించి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇప్పటికే ఈ కేసులో మొయినాబాద్ పోలీసులు 10 మందికి 41ఏ నోటీసులు జారీ చేశారు. ఇందులో ఖమ్మం జిల్లాకు చెందిన ఓ రాజకీయ పార్టీ నేత సమీప బంధువులున్నట్లు సమాచారం. ఈ నగదును అజీజ్ నగర్ పరిధిలో ఓ విద్యా సంస్థల ఛైర్మన్ కు చెందిన ఫాంహౌస్ లో నుంచి తరలించినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో ఫాంహౌస్ తో పాటు, ఆయన ఇల్లు, కార్యాలయాల్లోనూ ఐటీ అధికారులు సోదాలు చేశారు. పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే నగదు సీజ్ చేయగా, సోమవారం న్యాయస్థానంలో డిపాజిట్ చేయనున్నారు. ఎన్నికల ఖర్చుల కోసమే డబ్బు పంపేలా ఏర్పాట్లు చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.మరోవైపు, ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తూ అధికార, ప్రతిపక్ష నేతల వాహనాలను సైతం క్షుణ్ణంగా సోదా చేసిన అనంతరమే విడిచి పెడుతున్నారు. అక్టోబర్ 9 నుంచి ఇప్పటివరకూ రూ.625 కోట్లకు పైగా మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు. శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకూ రూ.18.64 కోట్లకు పైగా నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న మద్యం విలువ రూ.99.49 కోట్లకు పైగా ఉండగా, మత్తు పదార్థాల విలువ రూాయ34.35 కోట్లకు పైగా ఉందని వివరించారు. వీటితో పాటు రూ.78.62 కోట్లకు పైగా విలువైన బహుమతులు, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.మరోవైపు, సైఫాబాద్ పోలీసులు ఓ బ్యాంకులో రూ.8 కోట్ల నగదు ఫ్రీజ్ చేశారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ ఆదేశాలతో చర్యలు చేపట్టారు. ఈ నెల 13న విశాఖ ఇండస్ట్రీస్ కు చెందిన ఖాతా నుంచి విజిలెన్స్ సెక్యూరిటీస్ అనే సంస్థకు నగదు బదిలీ అయినట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఊఆఈఅ బ్యాంకు ఖాతా నుంచి ఐడీబీఐ బ్యాంకు ఖాతాకు బదిలీ అయిన నగదును ఆదివారం పోలీసులు ఫ్రీజ్ చేశారు. దీనిపై ఎన్ ఫోర్స్ మెంట్, ఐటీ అధికారులకు సమాచారం ఇచ్చారు.

## దారిద్రానికి నేస్తం హస్తం

### యాదాద్రిలో మంత్రి కేటీఆర్ రోడ్ షో



తెలంగాణ వీణ, యాదాద్రి : యాదగిరిగుట్టకు చేరుకున్న మంత్రి కేటిఅర్ కు పార్టీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. యాదగిరిగుట్ట రోడ్డు షో మంత్రి మాట్లాడుతూ 2001 నుండి కేసీఆర్ బాటలో నడిచిన వ్యక్తి సునీత. ఎత్తిన జెండా దించని రాణిరుద్రమల ఉద్యమం లో పనిచేసింది సునీత అక్క. 2014 లో ఎలా ఉంది యాదగిరిగుట్ట ఇప్పుడు ఎలా ఉంది. యాదాద్రి అద్భుతంగా పునర్నిర్మాణం అహోయింది. ఆలయ పునర్నిర్మాణం లో భాగంగా కొంతమందికి నష్టం జరిగింది. 3 వతేది తరువాత కొండపైకి ఆటోలు అనుమతి కి కృషి చేస్తా. కరెంట్ గురించి కాంగ్రెస్ పార్టీ వాళ్ళు మాట్లాడితే సిగ్గు వేస్తుంది. ఎడ్లు, ఎవసం తెలియదు కాంగ్రెస్ వాల్లకి. పాత రోజులు కావాలంటే కాంగ్రెస్ కి ఓటు వేయండి. 24 గంటలు కరెంట్ కావాలంటే బిఆరెస్ పార్టీ కి ఓటు వేయండి. 55 సంవత్సరాలు గెలిపిస్తే ఎం పికారు. దారిద్రానికి నేస్తం హస్తం. బిఆరెస్ వచ్చాక సాగునీరు తాగునీరు కష్టం పోయింది. కరోనా కష్టం వచ్చింది. 3 వ తేదిన కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయి. 18 సంవత్సరాలు నిండిన అమ్మాయిలకు సౌభాగ్యలక్ష్మీ పథకం క్రింద 3000 అందజేస్తాం. డిసెంబర్ 3 తేదీ తరువాత సన్న బియ్యం అందజేస్తాం. తెల్ల రేషన్ కార్డ్ ఉన్న ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా సౌకర్యం. ప్రతి ఉరులో మాహిళ సంఘాలకు సమ్మక్క సారక్కా పేరుతో సంఘ భవనాలు నిర్మాణం చేస్తాం. ఆలేరు ని రెవెన్యూ డివిజన్ గా మారుస్తాం. కొత్తగా రెండు మండలాలకు కృషి చేస్తాం. 55 సంవత్సరాలుగా చేయాలని పనులు 9 సంవత్సరాలలో అభివృద్ధి చేశామని అన్నారు.

# వారంతా జైలుకే



మొదటిపేజీ తరువాయి..
4 శాతం ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని అన్నారు. రాష్ట్రంలోని పసుపు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, ఫసల్ బీమా అమలు చేస్తామని చెప్పారు. పేదలకు వైద్యం కోసం 10 లక్షల వరకు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. మోడీ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణకు సరైన న్యాయం లభిస్తుందన్నారు అమిత్ షా. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని ఆరోపించారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఔటర్ రింగ్ రోడ్డు, మియాపూర్ భూ కుంభకోణానికి అవినీతికి పాల్పడ్డారన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి నాయకులను జైలుకు పంపుతామన్నారు. రైతుల పంట బీమా సొమ్మును బీజేపీ ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు. తమ ప్రభుత్వం వస్తే ఐదేళ్లలో 2.5 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు అమిత్ షా. తెలంగాణ ప్రజలు బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**ఈసారి మూడుసార్లు దీపావళి పండుగ జరుపుకుంటున్నారు**

తెలంగాణ ప్రజలు ఈసారి మూడుసార్లు దీపావళి జరుపుకుంటున్నారని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఇప్పటికే దీపావళి పర్వదినం జరుపుకున్నారని, కేంద్రం పసుపు బోర్డు ప్రకటించడం రెండో దీపావళి అని, డిసెంబర్ 3న ఫలితాలు వచ్చాక మరో దీపావళి జరుపుకుంటారన్నారు. కోరుట్లలో ఆయన బీజేపీ సకల జనుల విజయ సంకల్ప సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీసీలను మోసం చేస్తూ వచ్చాయని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి రాగానే అయోధ్య శ్రీరాముల వారి దర్శన భాగ్యం ఉచితంగా కల్పిస్తామని హామీ ఇచ్చారు. పసుపు బోర్డు కోసం ధర్మపురి అరవింద్ పోరాటం చేశారని కితాబునిచ్చారు. బీడీ కార్మికుల కోసం తాము 500 పడకల ఆసుపత్రిని నిర్మిస్తామన్నారు. ప్రధాని మోదీ పాలనలోనే తెలంగాణకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ కారు స్టీరింగ్ ఓవైసీ చేతిలో ఉంటుందని చురకలు అంటించారు. కుటుంబ పార్టీల వల్ల తెలంగాణకు ఎలాంటి మేలు జరగదని తెలిపారు. బీఆర్ఎస్ పాలన అంతా కుంభకోణాలమయం అన్నారు. తాము అధికారంలోకి రాగానే నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని హామీ ఇచ్చారు. మోదీ పాలనలో భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అయిదో స్థానానికి చేరుకుందని గుర్తు చేశారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయలలో బీఆర్ఎస్ అవినీతికి పాల్పడిందని ఆరోపించారు.



# ఏ మ్యానిఫెస్టోల్లో ఏముంది?

తెలంగాణ వీణ , హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ.. బరిలో ఉన్న మూడు ప్రధాన పార్టీలు తమ మేనిఫెస్టోల విడుదల పూర్తయింది. మొదట బీఆర్ఎస్ మేనిఫెస్టో రిలీజ్ చేయగా, రెండు రోజుల క్రితం కాంగ్రెస్ తన మేనిఫెస్టో ప్రకటించింది. ఆఖరున బీజేపీ కూడా తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తామో తెలుపుతూ మేనిఫెస్టో ప్రకటించింది. ఎన్నికలకు సరిగ్గా 11 రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఈ దశలో ప్రజలు పార్టీల ప్రచారంలోపాటు ఆయా పార్టీల మేనిఫెస్టోలను కూడా పరిశీలిస్తున్నారు. ఎవరికి ఓటు వేస్తే ఎలాంటి లబ్ధి కలుగుతుంది.. అని బేరీజు వేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు తెలంగాణలో ప్రధానంగా మూడు పార్టీల మేనిఫెస్టోపైనే చర్చ జరుగుతోంది.రెండుసార్లు సంక్షేమ ఎజెండాతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. మూడోసారి కూడా అదే ఎజెండాతో మేనిఫెస్టో ప్రకటించింది. కొత్త పథకాలు పొందుపరిచారు. రైతుబీమా తరహాలో.. ఈసారి ఎక్కువ మందిపై ప్రభావం చూపేలా కేసీఆర్ బీమా పథకాన్ని తెస్తామని ప్రకటించారు. తెల్ల రేషన్‌కార్డు ఉన్న అందరికీ బీమా వర్తింపజేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారు. అలాగే రేషన్ కార్డు ఉన్నవారికి సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. అన్ని సామాజిక పెన్షన్లు రూ. 5 వేలకు పెంచనున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. దివ్యాంగులకు పెన్షన్ ప్రస్తుతం రూ. 4 వేలు ఇస్తుండగా రూ.6 వేలకు పెంచుతామన్నారు. ఆరోగ్యశ్రీ పథకం రూ. 15 లక్షల పెంపుఅర్హులైన వారందరికీ రూ. 400కే సిలిండర్, అక్రిడేషన్ ఉన్న జర్మలిస్టులకు కూడా రూ. 400కే సిలిండర్ బీఆర్ఎస్ మేనిఫెస్టోలో కీలకం.

**ఆకర్షణీయంగా కాంగ్రెస్ మేనిఫెస్టో..**

ఈసారి తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి రావాలని భావిస్తున్న కాంగ్రెస్ అన్నివర్గాలను ఆకర్షించే మేనిఫెస్టో రూపొందించింది. మహాలక్ష్మి స్కీమ్, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పేరుతో ఆరు గ్యారంటీలను ప్రకటించిన కాంగ్రెస్.. మేనిఫెస్టోలో కూడా అనేక ఆక్షక అంశాలను చేరారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, కళ్యాణమస్తు పథకంలో భాగంగా ఆడబిడ్డల వివాహానికి లక్ష రూపాలయ ఆర్థిక సాయంతోపాటు ఇందిరమ్మ కానుకగా తులం బంగారం ఇస్తామని హస్తం పార్టీ మేనిఫెస్టోలో పేర్కొంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1న గ్రూప్?1 నోటిఫికేషన్ విడుదల చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఏప్రిల్ ఒకటిన గ్రూప్?2 నోటిఫికేషన్ విడుదల చేస్తామని తేదీలతో సహా మేనిఫెస్టోలో పేర్కొనడం గమనార్హం. జూన్ 1న గ్రూప్?3, గ్రూప్?4 నియామకాలకు నోటిఫికేషన్ వెల్లడిస్తామని తెలిపింది. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు విడతల్లో 2 లక్షల ఉద్యోగాలను పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. రైతు కూలీలు, కౌలు రైతులు ఆర్థికసాయం, ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, 250 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల పంట రుణమాఫీ. రైతులకు రూ.3 లక్షల వడ్డీ లేని రుణాలు, ధరణీ స్థానంలో 'భూమాత' పోర్టల్, కాలేజీకి వెళ్లే విద్యార్థులకు విద్యా భరోసా కింద రూ.5 లక్షలు, 18 ఏళ్లు పైబడిన ప్రతి విద్యార్థికి స్కూటీ, నిరుద్యోగుల కోసం యూత్ కమిషన్.. రూ. 10 లక్షలు వడ్డీ లేని రుణం, నిరుద్యోగ యువతకు నెలకు రూ. 4 వేల నిరుద్యోగ భృతి, దివ్యాంగుల నెలవారీ పెన్షన్ రూ. 6 వేలకు పెంపు వంటి అంశాలు ఉన్నాయి.

**ఇదీ బీజేపీ మేనిఫెస్టో..**

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే.. చేపట్టబోయే 10 అంశాలకు సంబంధించిన కార్యాచరణను మేనిఫెస్టోలో పొందుపరిచింది. సకలజనుల సౌభాగ్య తెలంగాణ పేరుతో రూపొందించిన ఈ మేనిఫెస్టోను కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించారు. సకల జనుల సౌభాగ్య.. పేరుతో రూపొందించిన మేనిఫెస్టోలో.. బీజేపీ అధికారంలోకి వస్తే.. ప్రజలందరికీ సుపరిపాలన, సమర్థవంతమైన పాలనపై దృష్టి పెట్టనున్నట్టు అమిత్ షా తెలిపారు. అవినీతిని ఉక్కుపాతంతో అణచివేయటంతో పాటు ప్రధాని మోదీ ఆలోచనలకు అనుగుణంగా.. సబ్ కా సాత్, సబ్ కా వికాస్? సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్.. నినాదంతో పాలన సాగిస్తామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ మేనిఫెస్టోలో ఉచితాలు ఎక్కువగా కనిపించడం లేదు. ఇక కాంగ్రెస్‌లో మాత్రం చాలా వరకు ఆకర్షణీయ అంశాలు ఉన్నాయి. దీంతో ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా మూడు పార్టీల మేనిఫెస్టోపై చర్చ జరుగుతోంది. ఆకర్షణీయంగా కాంగ్రెస్ మేనిఫెస్టో ఉండగా, తర్వాత స్థానంలో బీఆర్ఎస్, చివరన బీజేపీ మేనిఫెస్టో ఉన్నాయి. ఇక అన్ని పార్టీలు విద్య, ఆరోగ్యానికి అధిక ప్రధాన్యం ఇచ్చాయి. బీజేపీ, కాంగ్రెస్ రూ.10 లక్షల ఉచిత వైద్యం అందిస్తామని తెలుపగా, బీఆర్ఎస్ రూ.15 లక్షలకు పెంచుతామని ప్రకటించింది. విద్యకు అన్ని పార్టీలు ప్రత్యేక పాఠశాలలు, గురుకులాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించాయి. ఇక కాంగ్రెస్, బీజేపీ ఉద్యోగాల భర్తీకి ప్రాధాన్యం ఇచ్చాయి. గతంలో బీఆర్ఎస్ గెలుపులో ఈ అంశం కీలకంగా మారింది. కానీ, ఈసారి బీఆర్ఎస్ దానిని విస్మరించింది. మేనిఫెస్టోలో పేర్కొనలేదు. దీంతో కాంగ్రెస్, బీజేపీ దానిని కీలకంగా తమ మేనిఫెస్టోలో పేర్కొన్నాయి. కాంగ్రెస్ 2 లక్షల ఉద్యోగాలు ఏడాదిలో భర్తీ చేస్తామని ప్రకటించగా, బీజేపీ 10 లక్షల మంది మహిళలకు ఉద్యోగాలు ఇస్తామని తెలిపింది.



# కాంగ్రెస్‌పై కేసీఆర్ ఫైర్

మొదటిపేజీ తరువాయి..
వేయాలన్నారు. ధరణి తీసి బంగాళాఖాతంలో వేస్తరట కాంగ్రెసోళ్లు. వాళ్లు వస్తే వచ్చినాటికి సచ్చినాటికి కానీ. కాంగ్రెస్ మాటలను మీరంతా విమర్శించాలి. ధరణి తీసి బంగాళాఖాతంలో వేసి భూమాత పెడుతరట. అది భూమాతనా.. భూమేతనా..? మళ్లా వీఆర్‌వోలను తీసుకొస్తాం. 34 కాలమ్స్ పెడుతాం. కౌలుదార్ల కాలం పెడుతాం. అంటే రైతులకు కౌలుదార్లకు జుట్లు జట్లు ముడేస్తర..? ధరణి తీస్తే రైతుబంధు ఎలా వస్తుంది. మళ్లా వీఆర్వోలు, అగ్రికల్చర్ ఆఫీసర్లు సంతకం, సర్టిఫికెట్ తీసుకురా అంటరు. మళ్లీ లంచాలు, దళారీల రాజ్యం, వీఆర్ఏవోల రాజ్యం వస్తది అని కేసీఆర్ చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాల కిషన్‌ను గెలిపించాలని కేసీఆర్ కోరారు. గత పదేళ్ల నుంచి 70 ఏళ్లలో లేనంత శాంతంగా ఉంది తెలంగాణ. ఎవరికి తోచిన పని వారు చేసుకుంటున్నారు. వ్యవసాయ రంగం కుదుటపడ్డది. రైతుల ముఖాలు తెల్లవడ్డాయి. గ్రామాల్లో ఇండ్లు కట్టుకున్నాం. పల్లెల్లో పల్లె దవాఖానాలు, బస్తీల్లో బస్తీ దవాఖానాలు, నియోజకవర్గంలో 100, 200 పడకల దవాఖానాలు, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నామని అని కేసీఆర్ వివరించారు. టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త చెప్పారు. ఎలక్షన్ తెల్లారే ఆర్టీసీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని కడియం శ్రీహరికి మద్దతుగా ప్రచారం చేశారు. ఆర్టీసీ బిడ్డలు ఉన్నారు. వాళ్లది పాపం ఎప్పుడు ఉద్యోగం పోతదో తెల్వదు. ఒక అభద్రతా భావం. ఆర్టీసీ బిల్లు పాస్ చేసినం. అది గవర్నర్ ఆలస్యం చేయడం వల్ల అది కొంత ఆలస్యమైంది. ఎలక్షన్ తెల్లారే ఆర్టీసీ బిడ్డలను రెగ్యులరైజ్ చేసి గవర్నమెంట్ ఉద్యోగస్తులుగా చేసమని కేసీఆర్ స్పష్టం చేశారు.మరోవైపు, నల్గొండలో ప్రచారం చేస్తూ.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై ముఖ్యమంత్రి కేసీఆర్ నిప్పులు చెరిగారు. పండవెట్టి తొక్కేటోళ్లే కావాల్నా ఎమ్మెల్యేలు అని కేసీఆర్ ధ్వజమెత్తారు. నల్గొండ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని కంచర్ల భూపాల్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. బీఆర్ఎస్ సర్కారు హయాంలో నల్గొండ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని కేసీఆర్ చెప్పారు. కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రగల్భాలు మీకు తెలుసు. వాళ్ల డబ్బు అహంకారంతోని ఇంతకు ముందే నాకు నకిరేకల్‌లో చెబుతున్నారు. నకిరేకల్‌లో మేం గెలిచిన తర్వాత రామన్నపేట నుంచి నకిరేకల్ దాకా అందర్నీ పండవెట్టి తొక్కుతం అని మాట్లాడుతున్నారు కోమటిరెడ్డి అని కేసీఆర్ మండిపడ్డారు. ఈ పండవెట్టి తొక్కేటోళ్లే కావాల్నా ఎమ్మెల్యేలు..? వీళ్లేనా మనకు కావాల్సింది. భూపాల్ రెడ్డి ఓడినా, గెలిచినా ప్రజల్లో ఉన్న వ్యక్తి. గతంలో కూడా ఎమ్మెల్యేగా ఓడిపోయాడు ఆయన. ఎమ్మెల్యేగా ఓడిపోతే ఆయన హైదరాబాద్ పోయి ఉండలే. నల్గొండ అదే ఇంట్లో ఉన్నడు తప్ప ఇల్లు కూడా మార్చలేదు. ప్రజల మధ్యలో ఉండి, పొద్దున్నే లేస్తే మీ మధ్యలో తిరిగేటోళ్లు కావాల్నా..? గెలిచిన తెల్లారే హైదరాబాద్‌లో పడేటోళ్లు కావాల్నా..? దయచేసి ఆలోచించాలని కేసీఆర్ కోరారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.





# కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం




తెలంగాణ వీణ, హైదరాబాద్ : కేసీఆర్ అధికారంలోకి వచ్చి తొమ్మిదిన్నరేళ్లయిందని, ఈ సమయంలో కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరూ బాగుపడలేదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయభేరీ యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ వస్తే ప్రజల జీవితాలు బాగుపడతాయనుకుంటే రైతుల ఆత్మహత్యలు కలచివేశాయన్నారు. నిరుద్యోగంలో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని ధ్వజమెత్తారు. కేసీఆర్ ఇచ్చిన ఏ హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు తమ పార్టీ చేసిన అభివృద్ధి గురించి చెప్పకుండా కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారన్నారు. వచ్చే నెలలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. రైతులకు, ఉపాధి కూలీలకు, రైతు కూలీలకు కూడా అండగా ఉంటామన్నారు. గృహలక్ష్మి పథకం కింద పేదల ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు రూ.2500 అందిస్తామన్నారు. కేసీఆర్ చెప్పిన డబుల్ బెడ్రూం ఇళ్ళు ఎవరికీ రాలేదని, కానీ పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల చొప్పున అందిస్తుందన్నారు. వచ్చే నెల కాంగ్రెస్ గెలుస్తుందని, అప్పుడు పెన్షన్ రూ.4వేలకు పెంచుతామన్నారు. గ్యాస్ సిలిండర్ రూ.500కే అందిస్తామని హామీ ఇచ్చారు. మేం ఇన్ని మంచి పనులు చేయాలంటే మీరు ఒకే ఒక మంచి పని చేయాలని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే చాలని కోరారు. డిసెంబరు 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, ఆ రోజు నుంచి ప్రగతి భవన్ పేరును బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రజాపాలన భవన్‌గా మార్చుతామని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలందరికీ అందులోకి తలుపులు తెరిచే ఉంటాయని తెలిపారు. తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక నిన్న ఏర్పాటు చేసిన 'మీట్ ద ప్రెస్'లో రేవంత్ పలు విషయాలపై సూటిగా స్పందించారు. రాజకీయ పార్టీలకు ప్రజలు ఇచ్చే అధికారం కక్షలు తీర్చుకోవడానికి కాదని, ప్రజా సమస్యల కోసమని స్పష్టం చేశారు. కేసీఆర్ పాలనలో ఉన్నట్టు కాంగ్రెస్ పాలనలో నిర్బంధాలు ఉండబోమని తేల్చి చెప్పారు. కాళేశ్వరం నిర్మాణంలో అవినీతిపై సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తన రెండు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఏనాడూ తాను కక్షపూరితంగా వ్యవహరించలేదని రేవంత్ పేర్కొన్నారు. కొడంగల్‌లో గతంలో తనపై దాడి జరిగినా వ్యక్తిగత కక్షలు పెట్టుకోలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు గంటలే కరెంటు ఇస్తామని, రైతులు 10 హెచ్‌పీ మోటార్లు కొనుక్కోవాలని తాను చెప్పలేదని, కానీ కేసీఆర్ మాత్రం తాను అన్నట్టుగా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు, బోరు నీటిని పారించే దూరాన్ని బట్టి అవసరమైతే రైతులే వాటిని కొనుక్కుంటారని మాత్రమే చెప్పినట్టు వివరించారు. ఉచిత కరెంటుపై పేటెంట్ కాంగ్రెస్‌దేనని పునరుద్ఘాటించారు. తమ ఆరు గ్యారెంటీలు సాధ్యం కాదని చెబుతున్న కేసీఆర్ అంతకుమించి ఇస్తామని చెప్పడం ద్వారా వాటి అమలు సాధ్యమేనని అంగీకరించారని అన్నారు. రాష్ట్రంలో హంగ్ వచ్చే అవకాశమే లేదని, 1994 నుంచి ఇప్పటి వరకు ప్రతి ఎన్నికల్లోనూ తెలుగు ప్రజలు స్పష్టంగా ఏదో ఒక పార్టీకే పూర్తి మెజారిటీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో తాము 80 నుంచి 85 స్థానాల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.



## వచ్చే ఎన్నికల్లో తోగూరు ఆర్థర్ భారీ మెజార్టీతో గెలవాలి

**శబరిమల ఆలయంలో వేంపెంట వైసీపీ నేతల ప్రార్ధనలు**



తెలంగాణ వీణ, పాములపాడు : కేరళ రాష్ట్రంలోని, శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు.ఆర్థర్ 2024 ఎలక్షన్లలో ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొంది, నెక్స్ట్ సారి వచ్చే ప్రభుత్వంలో మినిస్టర్ పదవి రావాలని కోరుకుంటూ, పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామ గంటా రమేష్, బ్రహ్మయ్య ఆచారి, కిష్టారావుపేట నాగార్జున రెడ్డి, రేఖేందర్.వెంకట్, వారి ఫ్రెండ్స్, తదితర మండల వైసిపి నాయకులు ప్రత్యేక ప్రార్ధనలు చేయడం జరిగింది. ఈ విషయాన్ని తుమ్మలూరు గ్రామంలో జరుగుతున్న పల్లెకు పోదాం కార్యక్రమంలో చెప్పిన నాయకులతో ఎమ్మెల్యే తోగూరు.ఆర్థర్, తహసిల్దార్ జి. రత్న రాధిక, మండల వైస్ ఎంపీపీ బండ్లమూరి వెంకటేశ్వర్లు, మండల కో ఆప్షన్ నెంబర్ సయ్యద్.ముర్తుజా అలీ, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వి. రామసుబ్బయ్య, వేంపెంట గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ, రిటైర్డ్ హెచ్ఎం దానమయ్య, మండల నాయకులు నెమలి రమణారెడ్డి, గంటా.మధు సుధాకర్, ఎం పి యు పి ఉర్దూ స్కూల్ చైర్మన్ ఎస్.షేక్షావలి, ఇస్కాల మాలిక్, ఆర్.సాయి కృష్ణ, వెంకట నాయుడు, హుసేనాలం, హరిఫ్,తదితరులు సంతోషం వ్యక్తం చేసి, వారందరినీ అభినందించారు.

## ఘనంగా తోట వారి కార్తీక వన భోజన మహోత్సవ పూజలు..

**ఆర్థికంగా వెనుకబడిన తోట వారిని ఆదుకుంటాం..**

**ఆహ్వాన కమిటీ వెల్లడి..**



తెలంగాణ వీణ, తిరుపతి : తిరుపతి జిల్లాలోని తోట కుటుంబాల వారి కార్తీక మాస వన భోజన మహోత్సవ పూజా కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది.తిరుపతి దివ్యా రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని తోట కుటుంబీకులు అందరూ ఆనందోత్సాహాల తో పాల్గొన్నారు.అందరి నామ గొత్రాలతో తులసి ఉసిరి మొక్కలకు ప్రత్యేక పూజలు నిర్వహించి,కళ్యాణం నిర్వహించారు. అదేవిధంగా తోట వారి ఇలవేల్పు శ్రీ భువనేశ్వరి దేవి అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేసి సౌబాగ్య వ్రతం ఘనంగా చేశారు.ఆదివారం శ్రవణా నక్షత్రం కావడంతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేకంగా పుష్ప యాగం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు మంగళ ద్రవ్యాలతో పాటు సారె శ్రీ భువనేశ్వరి దేవి అమ్మవారి చిత్రపటాలను అందించారు.తోట కుటుంబాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి విద్యా,వైద్య పరంగా ఆర్థికంగా ఆదుకుని చేయూత నిస్తామని ఈ సందర్భంగా ఆహ్వాన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలు అర్చక స్వామి గిరీష్ అధ్వర్యంలో జరిగాయి. అందరూ ఆనందంగా పూజలు నిర్వహించి భోజనాలు చేసి ఒకరికొకరు యోగ క్షేమాలు తెలుసుకొని ఆదివారం ఆనందంగా శ్రీవారి పాదాల చెంత భక్తి తన్మయత్వంలో గడిపారుఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ సభ్యులు తోట జయరామ్ తోట వీర మనోహర్,తోట రాంసాయి,తోట అమర్నాథ్,తోట బాలాజీ,తోట చలం,తోట జయంతి,తోట లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర కీలకం

**విజ్ఞానాన్ని అందించే వ్యవస్థ గ్రంథాలయ వ్యవస్థ**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన**



తెలంగాణ వీణ , కర్నూలు : సమాజ అభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర కీలకమని అదే విధంగా విజ్ఞానాన్ని అందించే ఏకైక వ్యవస్థ గ్రంథాలయ వ్యవస్థ అని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న రోజుల ప్రకారం మనల్ని మనం మార్చుకుంటూ మన అస్తిత్వాన్ని నిలబెట్టుకుంటూ ఏదైతే ఉన్నతమైన లక్ష్యంతో ప్రజలకు విజ్ఞానాన్ని చేరువ చేయుట కొరకు గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందో అందుకు అనుగుణంగానే జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నవంబర్ 14వ తేది నుండి 20వ తేది వరకు నిర్వహించుకున్నామన్నారు. ముఖ్యంగా ఈ వారం రోజులలో ప్రతి ఒక రోజు విద్యార్థులకు ఎంతో ప్రముఖమైన అంశాల మీద అన్ని రకాల కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు తెలియచేసినందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మరి ముఖ్యంగా విద్యార్థులందరూ కేవలం పాఠ్యాంశాల పుస్తకాలు మాత్రమే పరిమితి కాకుండా వివిధ రకాల పుస్తకాలు చదివే అలవాటు అలవర్చుకోవాలని అప్పుడే ప్రపంచంలో జరిగే విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ 56 వ జాతీయ వారోత్సవాలు ముగింపు రోజు కార్యక్రమానికి కలెక్టర్ గారు ముఖ్య అతిధులుగా రావడం సంతోషంగా ఉందని, గత వారం రోజుల నుండి విద్యార్థి విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరిగిందని అందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కలెక్టర్ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రంథాలయ వ్యవస్థను మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చాలా కృషి చేస్తుందన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం పక్కన ఉన్న భవనం శిథిలావస్థలో ఉందని అందులో పందుల పెంపకలు జరపడం వల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలోనికి దుర్వాసన వస్తున్నందున గ్రంథాలయంలో చదువుకునే విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉందని వీలైతే ఆ భవనాన్ని గ్రంథాలయం సంస్థ కు కేటాయించినట్లయితే గ్రంథాలయ సంస్థ నిధులతో ఆ భవనాన్ని అభివృద్ధి చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గారిని కోరగా అందుకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.అనంతరం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రశంసా పత్రాలు, అవార్డులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, గ్రంథాలయ సంస్థ ఇంఛార్జి కార్యదర్శి పెద్దక్క, మైనార్టీ నాయకులు యూనస్, బిసి నాయకులు ధనుంజయ ఆచారి, లయన్స్ క్లబ్ సెక్రెటరీ శ్రీనివాసులు, సహాయ గ్రంథాలయ అధికారి గోవిందరెడ్డి, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠద్వార దర్శన ఏర్పాట్లపై టీటీడీ ఈవో సమీక్ష



తెలంగాణ వీణ, తిరుపతి : వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా డిసెంబర్ 23 నుంచి జనవరి ఒకటో తేదీ వరకు పది రోజులపాటు భక్తులకు కల్పించనున్న వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో సీనియర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ శ్రీవారి దర్శనార్థం వచ్చే సామాన్య భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల్లో సిబ్బంది అప్రమత్తంగా పనిచేసేలా అధికారులు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. నిఘా, భద్రత అధికారులు పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుని తిరుమలలోని ముఖ్యమైన ప్రాంతాలతో పాటు, తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో ఏర్పాటుచేయనున్న సర్వదర్శనం కౌంటర్ల వద్ద భద్రత, భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చంటి పిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బందికి ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు చేసినట్లు తెలిపారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు మినహా ఇతరుల నుండి ఈ పది రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని వెల్లడిరచారు. భక్తులు క్యూ లైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండడాన్ని నివారించేందుకు భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తున్నామని తెలియజేశారు. ఇందులో భాగంగా 2.25 లక్షల రూ.300/` ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు నవంబరు 10న విడుదల చేశామన్నారు. తిరుపతిలోని సర్వదర్శనం కౌంటర్లలో డిసెంబరు 22 నుండి మొత్తం 4,23,500 టోకెన్లు మంజూరు చేస్తామని తెలిపారు. భక్తుల కోసం రోజుకు 7 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ఉదయం 6 నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు అన్నప్రసాదాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కల్యాణకట్టల్లో తగినంతమంది క్షురకులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. శ్రీవారి ఆలయం, ఇతర ప్రాంతాల్లో ఆకట్టుకునేలా పుష్పాలంకరణ, విద్యుద్దీపాలంకరణ చేపట్టాలన్నారు. భక్తులకు సేవలందించేందుకు తగినంతమంది శ్రీవారి సేవకులను ఆహ్వానించాలని సూచించారు. ఈ సమీక్షలో టీటీడీ జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఎస్ఇ`2 జగదీశ్వర్‌రెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.

**రహదారుల నిర్మితమే**

## అభివృద్ధికి భవిష్యత్తు బాట

**డిప్యూటీ మేయర్ భూమన అభినయ్**

తెలంగాణ వీణ, తిరుపతి : ఏ ఊరు అభివృద్ధి చెందాలన్నా నూతన రహదారులు నిర్మితం కావలనే లక్ష్యంతో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్, అధికారుల సహకారంతో తిరుపతి అభివృద్ధికి నూతన మాస్టర్ ప్లాన్ రోడ్లను తీసుకొచ్చే అజెండాతో ముందుకు వెలుతున్నదని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న కొంకచెన్నయ్యగుంట మాస్టర్ ప్లాన్ రహదారిని సోమవారం డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ పరిశీలించి అధికారులకు సూచనలు చేస్తూ పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునిసిపల్ కార్పొరేషన్ సాధారణ నిధులతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొంకచెన్నయ్యగుంట వంద అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కావొస్తున్నాయని, సామవాయి మార్గము, తిమ్మినాయుడు పాళెం, రేణిగుంట రోడ్డులను కలుపుతూ నిర్మిస్తున్న ఈ మాస్టర్ ప్లాన్ రోడ్డు సుందరంగా, సౌకర్యవంతంగా తీసుకువస్తున్నామన్నారు. రహదారి నిర్మాణంలో నాణ్యాత ప్రమాణాలు పాటించాలని, డివైడర్ మధ్యలో గ్రీనరీ పెంపుకు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని, రహదారిలో ఎలక్ట్రికల్ పనులు పూర్తి అయ్యేందుకు తగు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కార్పొరేషన్ డిఈ విజయకుమార్ రెడ్డికి, ఎలక్ట్రికల్ డిఈ నరేంద్రకు డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి సూచించారు.



## పోలీసుల ముందే నిప్పంటించుకున్నాడు

తెలంగాణ వీణ, చిత్తూరు : పోలీస్స్టేషన్ ఎదుటే ఓ వ్యక్తి నిప్పంటించుకున్న ఘటన తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరిగింది. మణికంఠ అనే వ్యక్తి భార్య దుర్గ.. అతడితో విభేదించి బాషాతో సహజీవనం చేస్తోంది. దీనికి చంద్రగిరి ఖూలో పనిచేసే కానిస్టేబుల్ శ్రీనివాసులు సహకరించాడు. ఈ విషయమై శ్రీనివాసులు వద్దకు వెళ్లి మణికంఠ నిలదీయగా.. దొంగకేసు పెట్టి లోపలేస్తానని బెదిరించాడు. మనస్తాపం చెందిన మణికంఠ పెట్రోల్ పోసుకుని నిప్పటించుకోగా, పరిస్థితి విషమంగా ఉంది.

**వలస బాటలో పల్లె జనం**

# కరువు బారిన పల్లెలు..

**ఉపాధి కోసం సొంతవారిని,**

**ఊరిని వదిలి వలసలు**



తెలంగాణ వీణ, పత్తికొండ : పత్తికొండ మండలంలోని చక్రాల గ్రామంలోని ప్రజలు రెండు బులోరాలో దాదాపు 30 కుటుంబాలు సోమవారం చిత్తూరు, గుంటూరు జిల్లాలకు వలస వెళ్లారు. మండలంలో వలసలతో ఇప్పటికే మొత్తం గ్రామాలు ఖాళీ అయ్యాయి. వ్యవసాయ కూలీలతో పాటు చిన్న, సన్నకారు రైతులు కూడా పొట్ట చేతపట్టుకొని వలస వెళుతున్నారు. వర్షాలు రాక వేసిన పంటలు పూర్తిగా దెబ్బతిని అపార నష్టం వాటిల్లింది. పత్తి కొండ పట్టణ లో గ్రామంలో సారవంతమైన భూములు ఉన్నాయి. ఈ భూముల్లో టమోటా, మిరప, పత్తి, ఉల్లి పంటలను గణనీయంగా సాగు చేస్తారు. ఈ భూముల్లో పండిరచే వివిధ పంటలతో మార్చి నెల వరకు కూలీలకు చేతినిండా పని ఉండేది. కానీ ఈ ఏడాది అతివృష్టి, అనావృష్టి కారణంగా టమోటా ,మిర్చి, ఉల్లి, పత్తి పంటలకు వివిధ రకాల వైరస్‌లు చుట్టుముట్టాయి. ఫలితంగా పంటలు పూర్తిగా దెబ్బతిని ఎకరాకు మూడు నుంచి నాలుగు క్వింటాలు కూడా దిగుబడి రాని పరిస్థితి ఏర్పడిరది. రైతుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. ఈ నేపథ్యంలలో రోజు వారి వ్యవసాయ కూలీలకు పనులు లేకపోవడంతో పరిస్థితి దినదినగండంగా మారింది. మరోవైపు కౌలు రైతులు, చిన్న సన్నకారు రైతులు వ్యవసాయం కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియని అయోమయంలో పడ్డారు. వలసల తప్పడం లేదని వ్యవసాయ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలం నుంచి ప్రతి ఏటా పెద్ద ఎత్తున గుంటూరు, బెంగళూరు, ముంబై, హైదరాబాద్ తదితర నగరాలకు వలస వెళుతున్న అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉపాధి పనులు కల్పించాలి.. రైతు సంఘం నాయకులు ` మండలంలో కూలీలు వలస వెళ్తున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. ఉపాధి పనులు ప్రారంభించి వలసలు నివారించాలి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు పశ్చిమ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించి వలసలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి.

# చేయని నేరానికి జైలు శిక్ష

తెలంగాణ వీణ, విజయవాడ : వైసీపీ ప్రభుత్వం దురుద్దేశంతో చంద్రబాబుపై కేసు నమోదు చేసిందనే రీతిలో ఏపీ హైకోర్టు వ్యాఖ్యలు ఉన్నాయని టీడీపీ సీనియర్ నేత పయ్యావుల కేశవ్ అన్నారు. చంద్రబాబుకు పూర్తి బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు చేసిన వ్యాఖ్యల్లో ప్రభుత్వాన్ని.. సీఐడీని చాలా వరకు తప్పు పట్టింది అని ఆయన పేర్కొన్నారు. మేం ఇన్నాళ్లూ చేసిన వాదనలనే బెయిల్ తీర్పులో కోర్టు ప్రస్తావించింది.. స్కిల్ కేసులో మొదటి నుంచి చివరి వరకు చంద్రబాబు కనుసన్నల్లో ఉన్నట్టుగా సీఐడీ చిత్రీకరించింది.. సీఎంగా ఉన్న చంద్రబాబుకేం సంబంధం లేదనే రీతిలో కోర్టు వ్యాఖ్యానించింది అని పయ్యావుల కేశవ్ అన్నారు.సీఐడీ చేసిన ఆరోపణలకు.. అభియోగాలకు ఆధారాలు చూపలేదని కోర్టు స్పష్టంగా చెప్పింది అని టీడీపీ పయ్యావుల కేశవ్ తెలిపారు. అసలు ఆధారాలుంటే కదా చూపడానికి?.. టీడీపీ అకౌంట్లోకి స్కిల్ కేసు డబ్బులు వచ్చాయని కూడా ప్రాథమిక ఆధారాలు కూడా చూపలేదని కోర్టు అభిప్రాయపడిరది.. సరైన ఆధారాల్లేకుండా రిమాండుకు ఎలా పంపారనే భావన వచ్చేలా కోర్టు వ్యాఖ్యలున్నాయని ఆయన చెప్పుకొచ్చారు. చంద్రబాబు ఖాతాలో డబ్బులు చేరాయనే అభియోగానికి ఎలాంటి ఆధారాలు సీఐడీ చూపలేకపోయారనే కోర్టు తన తీర్పులో ప్రస్తావించింది.. 30 రోజులు జైల్లో ఉంచిన తర్వాత కూడా చంద్రబాబుకు లబ్ది చేకూరిందనే ఆధారాలు చూపలేకపోయారని కోర్టు స్పష్టంగా చెప్పింది అని పయ్యావుల తెలిపారు.స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషనుకు నష్టం ఎలా జరిగిందనే ఆధారమూ లేదని కోర్టు వ్యాఖ్యానించింది అని టీడీపీ సీనియర్ నేత కేశవ్ అన్నారు. ఎలాంటి ప్రాథమిక ఆధారాలను కూడా సమర్పించలేకపోయారని కోర్టు అభిప్రాయపడిరది.. సునీత ఫైల్ చదవకుండానే కామెంట్లు రాశారని మేం గతంలోనే చెప్పాం.. టీడీపీ తప్పుడు సమాచారంతో తప్పుదోవ పట్టిస్తోందని సజ్జల వంటి వారు మాట్లాడారు.. మేం చెప్పిన దాంతోనే కోర్టు ఏకీభవించింది.. ఇప్పుడు వైసీపీ ఏమంటుంది?.. బెయిల్ ఆర్డరులోనే ఫైనల్ జడ్జిమెంట్లో రాసినట్టు కోర్టు తన తీర్పులో ప్రస్తావించింది.. పన్ను ఎగవేత విషయంలో అప్పటి సీఎం చంద్రబాబుకేం సంబంధం లేదని కోర్ట్ అభిప్రాయపడిరది అని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ కే?సులో సీఐడీకి ఏం తోచిందో అదే పెట్టేశారు అని టీడీపీ సీనియర్ నేత పయ్యావు కేశవ్ ఆరోపించారు. కోర్టు తీర్పు.. కామెంట్లు వైసీపీకి చెంపపెట్టులా ఉంది.. కోర్టు వ్యాఖ్యానాలు చూస్తే చంద్రబాబుకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. చేయని తప్పుకు 50 రోజులు చంద్రబాబు జైల్లో గడపాల్సిన పరిస్థితి వచ్చిందనేది ఈ తీర్పులో కోర్టు చేసిన వ్యాఖ్యలతో స్పష్టమైంది అని పయ్యావుల కేశవ్ చెప్పుకొచ్చారు.



## కంటోన్మెంట్ లో బీజేపీ అభ్యర్థి శ్రీ గణేష్ ను గెలిపించండి..జంపన ప్రతాప్



తెలంగాణవీణ, కంటోన్మెంట్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో న్యూ బోయిన్ పల్లి నూతన్ కాలనీ ,పెద్దతోకట్ట, జయనగర్ ఆటో స్టాండ్ వద్ద బీజేపీ అభ్యర్థి శ్రీ గణేష్ మాజీ బోర్డ్ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నూతన్ కాలనీ వాసులను అనంతరం పెద్దతోకట్ట ఉమా మహేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులను. సంజీవయ్య నగర్ వాసులను బీజేపీ అభ్యర్థి శ్రీ గణేష్ కలిసి ఈ సారి బీజేపీ కి మద్దతు తెలపాలని అభ్యర్థించారు. బిఅర్ఎస్ ప్రభుత్వం తమ పార్టీ కార్యకర్తలకే దళిత .బిసి. మైనారిటీ బంధు అందజేసిందని శ్రీ గణేష్ తెలిపారు. అనంతరం జంపన ప్రతాప్ మాట్లాడుతూ కమలం పువ్వు గుర్తుపై వోట్ వేసి శ్రీ గణేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో రాగిరు ప్రభుకుమార్ గౌడ్, ప్రతాప్ రెడ్డి,బి.ఎ న్ శ్రీనివాస్, సురేష్. నర్సింగ్ రావు. రాకేష్,బాబురావు, శ్రీనివాస్, నవీన్,సంతోష్, గణేష్, శ్రీనివాస్, బాలకృష్ణ క్రాంతి, వరప్రసాద్, నాగరాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మోటర్ మెకానిక్ ల సంక్షేమానికి కృషి చేస్తా - మర్రి రాజశేఖర్ రెడ్డి

**మర్రికే మా మద్దతంటున్న అసోసియేషన్ నాయకులు**
**దిచక్రవాహన మేకనిక్ ల సమ్మేళనంలో పాల్గొన్న మర్రి రాజశేఖర్ రెడ్డి**



తెలంగాణవీణ, మల్కాజిగిరి ; ద్విచక్ర వాహనాల మెకానిక్ ల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నియోజకవర్గంలోని లోతుకుంట శుభశ్రీ గార్డెన్ లో నిర్వహించారు. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల ద్విచక్ర వాహన మెకానిక్, ఆటో మొబైల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి స్థానిక కార్పొరేటర్లతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ మెకానిక్ లు ఎంతో నైపుణ్యం కల్గి ఉండి స్వయం ఉపాధితో జీవనం సాగిస్తున్నారన్నారు. మెకానిక్ ల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకుంటామని, ఆర్థిక సామాజిక ఎదుగుదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో ముచ్చటగా మూడో సారి అధికారంలో తీసుకొస్తే, కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా నిలవడం ఖాయమన్నారు. మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వేలాధి కుటుంబాలు మెకానిక్ వృత్తిపై ఆధారపడి ఉంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వీరికి ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందించి, ఆరోగ్య భద్రత కల్పించాలనీ కోరారు. కార్యక్రమంలో కల్వకుంట్ల తేజేశ్వర్ రావు,కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ కిశోర్ గౌడ్, నేమూరి శ్రీధర్ గౌడ్, ఎంహెచ్ఆర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్, శ్రీనివాస్, మాధవ రెడ్డి, శ్రీశైలం, పాషా, నరేందర్ యాదవ్, అల్వాల్,మల్కాజిగిరి అధ్యక్షుడు శ్రీనివాస్, భాస్కర్ గౌడ్, రాము,సందీప్, రహీం, కలీం పాల్గొన్నారు.

## కూలినపై కప్పు...ముగ్గురు దుర్మరణం

తెలంగాణవీణ: హైదరాబాద్‌లో నిర్మాణంలో ఉన్న ఓ ఇండోర్ స్టేడియంలో ప్రమాదం జరిగింది. పైకప్పు కూలడం వల్ల ముగ్గురు కూలీలు చనిపోయినట్లుగా తెలుస్తోంది. ప్రమాదం జరిగిన సమయంలో దాదాపు 20 మంది కూలీలు పని చేస్తున్నట్లుగా సమాచారం. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కనకమామిడిలో ఈ స్టేడియం నిర్మాణం జరుగుతోంది. నిర్మాణ పనులు చేస్తున్న దాదాపు 14 మంది కూలీలు గోడ కింద చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో 12 మందిని బయటకు తీసినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన మరింత సమాచారం తెలియాల్సి ఉంది.ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు చేపడుతున్నారు. శిథిలాలను పూర్తిగా తొలిగించిన తర్వాత మృతుల సంఖ్యపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. నిర్మాణంలో నాణ్యత లేకపోవటం వల్ల నిర్మాణంలో ఉన్న స్టేడియం కూలిందా? లేదా డిజైన్ లోపమా? అనేది విచారణ చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

## సికింద్రాబాద్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**సికింద్రాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగ పాణి**

తెలంగాణ వీణ, సికింద్రాబాద్: సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగ పాణి అన్నారు. అడ్డగుట్ట డివిజన్ లోని నార్త్ లాలగూడ, కట్టెలామండి, హనుమాన్ టెంపుల్, లిల్లీమోడల్ హై స్కూల్, శేష్ పహాడ్, శాంతి నగర్ వాటర్ ట్యాంక్,ఎస్ ఎఫ్ స్కూల్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి మేకల సారంగా పాణి మాట్లాడుతూ..పదేళ్లుగా సికింద్రాబాద్ నుపాలించిన స్థానిక ఎమ్మెల్యే ఈ నియోజకవర్గమును అభివృద్ధి చేయటంలో విఫలం చెందాడని తెలిపారు.బిజెపి కి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుంది అని పేర్కొన్నారు. నియోజకవర్గం లో ఏ బస్తీ నీకూడా అభివృద్ధి చేయలేని సిట్టింగ్ ఎమ్మెల్యే ను మళ్ళీ గెలిపిస్తే మరో ఐదేళ్లు మోసపోతారు అని పేర్కొన్నారు. బిజెపి కేంద్రంలో అనేక ప్రజా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు.దేశవ్యాప్తంగా మోడీ గాలి వీస్తోందని, తెలంగాణలో బిజెపి సీఎం అభ్యర్థిని ప్రకటించిన ఘనత బిజెపి, మోడీ దే నని పేర్కొన్నారు.

## మళ్లీ కారే... అంబర్ పేట్‌లో కాలేరే


తెలంగాణ వీణ : హైదరాబాద్ : కాంగ్రెస్ బిజెపిలో ఎంత దుష్ప్రచారాలు చేసిన మళ్లీ కెసిఆర్ సారు కారు గెలుపును ఆపలేరని అంబర్ పేట బీ ఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ అన్నారు. ఈరోజు బాగ్ అంబర్పేటలో ర్పొరేటర్ శ్రీమతి పద్మా వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు డి పి రెడ్డి పద్మావతి రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ చంద్ర మోహన్ పార్టీ నేతలు మరియు కార్యకర్తలతో నిర్వహించిన ఎన్నికల ప్రచార పాద యాత్రకు బాగ్ అంబర్ పేట ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. కాలేరువెంకటేష్ బతుకమ్మ కుంట, శ్రీనివాస్ నగర్, నందనవనం, సాయి మధురా నగర్ ప్రాంతాల్లోని వీధులలో. సీఎం కేసీఆర్ తెలంగాణ అభివృద్ధిలో తీసుకువచ్చిన మార్పును వివరిస్తూ,కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.అభివృద్ధి సంక్షేమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టబోతున్నారని బ్రహ్మాండమైన మెజార్టీతో గెలుస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.


# మల్కాజిగిరిలో బీఆర్ఎస్ ప్రచార హోరు

**విస్తృత ప్రచారంలో దూసుకెళ్తున్న కారు...**
**ఇంటింటికి కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు..**



తెలంగాణవీణ, మల్కాజిగిరి ; మల్కాజిగిరిలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తోంది. నియోజకవర్గంలో గులాబీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టును వివరిస్తూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బలపర్చాలని అభ్యర్థిస్తున్నారు. పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలనీ, సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని వివరిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి పార్టీని బారీ మెజార్టీలో గెలిపించాలని గడప గడపకు ప్రచారాన్ని మమ్మురంగా చేపడుతున్నారు. మౌలాలీ, మల్కాజిగిరి, గౌతంనగర్, ఈస్టుఆనంద్ బాగ్, వినాయక్ నగర్, నేరేడ్ మెట్, అల్వాల్, వెంకటాపురం, మచ్చబొల్లారం డివిజన్ల పరిధిలోని కార్పొరేటర్లు పార్టీ శ్రేణులతో కలిసి ఇంటించి ప్రచారం నిర్వహిస్తున్నారు. మల్కాజిగిరి నియోజకవర్గాన్ని మాడల్ గా తీర్చిదిద్దేందుకు తనకో అవకాశం కల్పించాలని కోరుతూ మర్రి రాజశేఖర్ రెడ్డి నిర్వహిస్తోన్న ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని , మల్కాజిగిరిలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కొనసాగుతున్న చేరికలు మర్రి రాజశేఖర్ రెడ్డిని బలపర్చుతూ పలు సంఘాలు, వివిధ పార్టీల నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పలువురు నాయకులు, మేధావులు పార్టీలో చేరుతున్నారనీ, మల్కాజిగిరిలో బీఆర్ఎస్ వైపే ప్రజలు మెగ్గుచూపుతున్నారని పార్టీ నాయకులు చెబుతున్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి బీఆర్ ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తోందనీ, తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాడం ఖాయమంటున్నారు. ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ ఆధ్వర్యంలో.... నందికంటి శ్రీధర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థిని బారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. పార్టీశ్రేణులతో కలిసి బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రాష్ట్రంలో చేపట్టిన ప్రగతిని, భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ తనదైన శైలీలో ప్రచారన్ని మమ్మురం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు బీఆర్ఎస్ లో చేరి మర్రికి మద్దతు ప్రకటించారు.






## అడ్డగుట్టను ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దాం

**: తీగుల్ల పద్మారావు గౌడ్**
**- పాదయాత్రలో ఘన స్వాగతం పలికిన ప్రజలు**






తెలంగాణవీణ, సికింద్రాబాద్ : సికింద్రాబాద్ ను జంట నగరాల్లోని అభివృద్ధిలో అగ్ర కేంద్రంగా, అడ్డగుట్టను అభివృద్ధికి చేరునామగా తీర్చిదిద్దిన ఘనత తమదేనని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. అడ్డగుట్ట లోని వివిధ బస్తీలో పద్మారావు గౌడ్ తన ఎన్నికల ప్రచారాన్ని స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ తో కలిసి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో కనీ వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులను చేపట్టామని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో తమదే అగ్ర స్థానమని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. స్థానికుల అభిమతాలకు అనుగుణంగా అడ్డగుట్టలో అన్ని సదుపాయాలను కల్పించేందుకు తాము ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని పద్మారావు గౌడ్ తెలిపారు. అడ్డగుట్ట ప్రజల చిరకాల స్వప్నం నేరవేర్చేలా ఇటీవల రూ.72 కోట్లతో తుకారాం గేటు ఆర్ యు బీ నిర్మించామని, వారి ప్రయోజనార్థమై రూ.13 కోట్ల ఖర్చుతో ఆసుపత్రి ని నిర్మిస్తున్నామని తెలిపారు. సితాఫలమండీ ప్రభుత్వ స్కూల్ లో కొత్త జూనియర్, డిగ్రీ కాలేజీల ను తామే నెలకొల్పామని, వాటికీ కొత్త భవనాలను నిర్మించే బాధ్యతను కుడా తామే చేపట్టి ముఖ్యమంత్రి గారి నుంచి రూ.30 కోట్ల మేరకు ప్రత్యేక నిధులను సాధించామని తెలిపారు. అదే విధంగా కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రికి రూ.12 కోట్ల మేరకు నిధులను సమకూర్చి కొత్త భవనాలను నిర్మిస్తున్నామని వివరించారు. సితాఫలమండీ ప్రజల అవసరాలను గుర్తించి ఆయా సదుపాయాలను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అడ్డగుట్ట బీ సెక్షన్, డీ సెక్షన్, వడ్డెర బస్తీ, రియో పాయింట్, తుకారం గేటు, తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పర్యటించి ఓటర్లను కలుసుకున్నారు. వివిధ ప్రదేశాల్లో స్థానికులు పద్మారావు గౌడ్ కు ఘన స్వాగతం పలికారు. డివిజన్ పరిధిలో ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో అడ్డగుట్ట నాయకులు, కార్యకర్తలు పద్మారావు తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పద్మారావు గౌడ్ నిర్వహించిన పర్యటనలో పలువురు ఇతర పార్టీ ల నేతలు కూడా పాల్గొని ఆయనకు మద్దతు తెలపడంతో పాటు బీ ఆర్ ఎస్ లో చేరారు. అడ్డగుట్ట టీ డీ పీ సీనియర్ నేత గణేష్ దంపతులు, అనుచరులు పద్మారావు గౌడ్ సమక్షంలో బీ ఆర్ ఎస్ లో చేరారు. వారికి ఖండువాలు కప్పి స్వాగతం పలికారు.

## మల్కాజిగిరిలో జోరుగా బీజేపీ ప్రచారం...

**అగ్రనేతలు, సినీనటీల రోడ్డు షోలు...**
**బస్తీల్లో మమ్మురంగా ఎన్నికల ప్రచారం...**





తెలంగాణవీణ, మల్కాజిగిరి ; మల్కాజిగిరి నియోజకవర్గంలో బీజేపీ జోరుగా ఎన్నికల ప్రచారశైలీ కొనసాగుతోంది. సినీనటీలతో పాటు పార్టీ అగ్రనేతలు నియోజకవర్గంలో మమ్మురంగా ప్రచారం చేపడుతున్నారు. రాష్ట్రంలో అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమనీ, మల్కాజిగిరి అభ్యర్థి ఎన్. రామచంద్రరావుకు మద్దతుగా బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా గౌతంనగర్ లో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. ప్రజలకు అభివాదం చేస్తూ బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థించారు. కేంద్రంలో దేశ ప్రదాని మోదీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అనుగునంగా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న కుటుంబ పాలనుకు చరమగీతం పాడాలని కోరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లేస్తే దండుగేనని బీజేపీకే మద్దతు ప్రకటించి పార్టీ అభ్యర్థులను బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఓబీసీ జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్, ఆర్కే శ్రీనివాస్, కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మిలతో పాటు పలువురు పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

**వినాయక్ నగర్, మల్కాజిగిరి డివిజన్ లలో...**
బీజేపీ అభ్యర్థి ఎన్ . రామచంద్రారావును గెలింపించాలని కోరుతూ డివిజన్ ల పరిధిలోని పలు కాలనీలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బడుగు బలహీల వర్గాలకు బీజేపీ అండగా నిలుస్తోందనీ ఎన్నికల్లో బీజేపీకే ఓటేసీ పార్టీ అభ్యర్థి రామచంద్ర రావు గెలిపించాలని కోరుతూ వినాయక్ నగర్ , శివా నగర్, కాకతీయ నగర్ , మల్కాజిగిరి హనుమాన్ వ్యాయామశాల ఎన్నికల ప్రచారం నిర్వహించి బీజేపికి మద్దతు కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యక్రమాలు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ బీజేపీ గెలిపించాలని కార్పొరేటర్లు, రాజ్యలక్ష్మి , శ్రావణ్ లు కోరారు. కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



# కింగ్ లే కానీ..ఉద్యోగాలు ఎక్కడ

తెలంగాణ వీణ : హైదరాబాద్ : మంత్రి కేటీఆర్ ఐటిలో కింగ్ అంటారు.. ఉద్యోగాలు మాత్రం ఇవ్వరు అంటూ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరి ఫైర్ అయ్యారు. గెలుపు తథ్యం అనేది జగమెరిగిన సత్యమని ఎవరెన్ని ఇబ్బందులు పెట్టినా గెలిచేది కాంగ్రెస్ అన్నారు. 10కి 10 స్థానాలు గెలుస్తున్నామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ లు పదేపదే వాయిదాలు ఎందుకు పడుతున్నాయన్నారు. ఇది ప్రభుత్వ అసమర్థత కాదా? అని ప్రశ్నించాఉ. నిరుద్యోగుల తల్లిదండ్రుల భాద వర్ణనాతీతమన్నారు. దేశ భవిష్యత్తులో భాగస్వాములు కావాల్సిన యువత ఉద్యోగాలు లేక పెడదారి పడుతున్నారని అన్నారు. రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ కు ఊహించని ఆదరణ లభిస్తోందన్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాలనుంచి ఆహ్వానిస్తున్నారు కాంగ్రెస్ ను అన్నారు. పరిపాలన దిగజారినపుడు ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తలిపారు. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. కారుగుర్తు రద్దు కాబోతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికార పార్టీ నేతలు అధికార మదంతో విర్రవీగుతున్నారని మండిపడ్డారు. అవన్నీ మాకు బలంగా మారుతున్నాయన్నారు.బీఆర్ఎస్ ను ప్రజలు చెంప దెబ్బ కొట్టబోతున్నారని అన్నారు. ఆత్మపరిశీలన చేసుకోవాలి బీఆర్ఎస్ నాయకులని అన్నారు. బ్రహ్మాండమైన స్పందన వస్తుంది కాంగ్రెస్ కు అన్నారు. ఎంఐఎం నేతలు ఎన్ని చెప్పినా ముస్లిం సోదరులు తరలి వచ్చి కాంగ్రెస్ కు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. ఇవ్వలా అజారుద్దీన్ మాకు మద్దతు ఇస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఖిల్లాలో ఉన్న ముస్లిం సోదరుల వద్దకు వెళ్తున్నామన్నారు. ఖిల్లాను కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశా అన్నారు. జిల్లాలో చేపల పెంపకాన్ని ఏర్పాటు అంటే నా వల్లనే అని తెలిపారు. ఖమ్మం రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేసింది నేనే అని, ఖమ్మం నుంచి గార్ల వరకు రైల్వే స్టేషన్ లు అభివృద్ధి చేసింది నేనని అన్నారు. జిల్లాలో గిరిజన భవనాలు కట్టి వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టానని తెలిపారు. కొన్నాళ్ళు ప్రజలు ఎందుకో దూరం పెట్టారని.. ఇపుడు వాళ్లకు ఎవరేంటో అర్థమై మళ్లీ మన వద్దకు వస్తున్నారని తెలిపారు. డబుల్ బెడ్రూం ఇల్లు రెండు ఏళ్లకే కురుస్తున్నాయని మండిపడ్డారు. పోలీసులు కూడా వచ్చి వారి బాధలు చెప్పుకున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.జీతాలు 15 వ తేదీన పడుతున్నాయని, రైతులకు బేడీలు వేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఇక్కడ రైతు బంధు ఇవ్వరు, రుణమాఫీ ఇవ్వరు కానీ పక్క రాష్ట్రానికి ఆర్థిక సహాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఐటిలో కేటీఆర్ కింగ్ అంటారు కానీ.. ఉద్యోగాలు మాత్రం ఇవ్వరని తెలిపారు. ఓటు సామాన్యుడి అస్త్రమన్నారు. జాగ్రత్తగా ఓటుని ఉపయోగించుకోవాలని తెలిపారు. తెలంగాణకు పునాది వేసింది సోనియా గాంధీ కాబట్టి.. కాంగ్రెస్ కు ఓటు వేసి అధికారంలోకి తీసుకురావాలన్నారు. సంబాని, ఎడవల్లి లకు భాద కలగడం సహజమన్నారు. పొత్తులో సీటు పోయింది ఎవరేం చేస్తామన్నారు. వాళ్ళు పార్టీ మారడం భాద అనిపించింది కానీ.. మళ్లీ వారు పార్టీలోకి వస్తారని కీలక వ్యాఖ్యలు చేశారు. రామసహాయం మాధవి రెడ్డి ని సస్పెండ్ చేయడం దారుణమన్నారు. చంద్రబాబుకు కష్ట కాలంలో సహకరించాం కాబట్టే.. ఇప్పుడు టీడీపీ వాళ్ళు మాకు మద్దతు ఇస్తున్నారని అన్నారు. కొత్తగూడెంలో సీపీఐకి సీటు ఇచ్చాము కాబట్టి.. ఖమ్మం సీపీఐ పార్టీ కూడా మాకు మద్దతు ఇవ్వాలని కోరారు. సీఎల్పీ నేత భట్టి నిర్ణయాన్ని గౌరవించాలన్నారు.

## కాంగ్రెస్‌కు ఎమోషనల్ డ్యామేజీ

తెలంగాణ వీణ : సరాగా అవుతాడని ఎన్నికల ప్రచారానికి పిలిస్తే.. అసలుకే ఎసరు పెట్టారని ఆ సీనియర్ నేతపై టి.కాంగ్రెస్ నేతలు ఉసూరుమంటున్నారు. రాక రాక వచ్చి ఎన్నికల వేళ పెద్ద తలనొప్పి తెచ్చిపెట్టాడంటూ లోలోన గులుగుకుంటున్నారు నేతలు.ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన నాటి కేంద్ర హోంమంత్రిగా చిదంబరంతో ఎన్నికల ప్రచారం చేయిస్తే ప్రయోజనం ఉంటుందని భావించారు లోకల్ కాంగ్రెస్ లీడర్. కానీ, ఆ ప్లాన్ కాస్తా చిదంబరం వ్యాఖ్యలతో బెడిసికొట్టింది. ఆయన వస్తే ప్రయోజనం ఏం జరిగిందో తెలియదుగానీ.. ఆయన చేసిన కామెంట్స్‌ను కవర్ చేయడానికి తలలు పట్టుకుంటున్నారు కాంగ్రెస్ నేతలు. తాజాగా హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన చిదంబరం.. అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ ఏర్పాటైందన్నారు. తెలంగాణ కోసం ఎంతో మంది ఆత్మబలిదానాలు చేసుకున్నారని, ఇందుకు క్షమాపణలు తెలియజేస్తున్నానని అన్నారు. చిదంబరం చేసిన ఈ ఒక్క మాట.. రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించింది.కాంగ్రెస్ మాంచి దూకుడుమీదున్న ఈ సమయంలో చిదంబరం చేసి ఒక్క కామెంట్.. అంతా తలకిందులు చేసేసింది. కాంగ్రెస్‌కు చిదంబరమే విలన్‌గా మారారంటూ ఆ పార్టీలోనే కిందిస్థాయి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. కాంగ్రెస్ వల్లే తెలం గాణ యువకుల ఆత్మహత్యలు జరిగినట్లు చిదంబరం వ్యాఖ్యలు ఉన్నా యన్నా రు. చిదంబరం వ్యాఖ్యల నేపథ్యంలో.. తెలంగాణ వ్యాప్తంగా ఫ్లెక్సీ వార్ నడుస్తోంది. తెలంగాణ యువకుల ఆత్మహత్యలకు కాంగ్రెస్సే కారణమంటూ ఫ్లెక్సీలు వెలిశాయి. రాహుల్ గాంధీ రాకను నిరసిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు ప్రత్యర్థులు. ఉద్యమకారులను బలితీసుకున్న కాంగ్రెస్‌ను బతకనివ్వొద్దూ అంటూ ఫ్లెక్సీలు వెలిశాయి. అమరుడు శ్రీకాంతాచారితో పాటు ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.







## సారంగాదరియా మూవీ టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల

రాజా రవీంద్ర ప్రధాన పాత్రలో సాయిజా క్రియేషన్స్ పతాకం పై చల్లపల్లి చలపతిరావు దివ్య ఆశీస్సులతో ఉమాదేవి డ శరత్ చంద్ర నిర్మాతలుగా పద్మారావు అబ్బిశెట్టి (అలియాస్ పండు) దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం'' సారంగదరియా'' ఈ చిత్రం టైటిల్ పోస్టర్ని యంగ్ హీరో రాజ్ తరుణ్ చేతు లమీదుగా విడుదల అయ్యింది ఈ సందర్భంగా రాజ్ తరుణ్ మాట్లాడుతూ: సారంగదరియా ఫస్ట్ లుక్ పోస్టర్ నేను విడుదల చెయ్యడం చాలా సంతోషంగా ఉంది పోస్టర్ అండ్ టైటిల్ చూడగానే పాజిటివ్ గా చాలా బాగుంది అనిపించింది ఫ్యామిలీ చిత్రం గా త్వరలో విడుదల కానున్న ఈ మూవీలో ప్రధాన పాత్రలో నటిస్తున్న మా రాజా రవీంద్ర అన్నకి ప్రొడ్యూసర్స్ శరత్ చంద్ర గారికి ఉమాదేవి గారికి మరియు ఈ చిత్రం తో డైరెక్టర్ గా పరిచయం అవుతున్న పద్మారావు అలియాస్ పండు కి ''సారంగ దరియా'' సక్సెస్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నాను అని అన్నారు. ప్రొడ్యూసర్ శరత్ చంద్ర మాట్లాడుతూ. మా ఫస్ట్ లుక్ టైటిల్ పోస్టర్ అ డిగిన వెంటనే విడుదల చేసిన హీరో రాజ్ తరుణ్ గారికి చాలా థాంక్స్ త్వరలో మూవీ విడుదలకి సన్నాహాలు చేస్తున్నాము మా ''సారం గదరియా'' అందరికీ నచ్చేలా ఉంటుంది అని ప్రొడ్యూసర్ తెలిపారు.డైరెక్టర్ పద్మారావు అబ్బిశెట్టి(పండు )మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం నేను ''సారంగదరియా'' మూవీ తో దర్శ కుడిగా పరిచయమవుతున్నను ఈ అవకాశం ఇచ్చిన మా ప్రొడ్యూసర్స్ ఉమాదేవి డ శరత్ చంద్ర గారికి ధన్యవాదాలు. ఈ రోజు మా మూవీ పోస్టర్ విడుదల చేసిన హీరో రాజ్ తరుణ్ గారికి థాంక్యూ . చిత్రం ఇంత బాగా రావడానికి సపోర్ట్ చేసిన రాజా రవీంద్ర గారికి ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఈ సినిమా ఒక మధ్యతరగతి ఫ్యామిలీ లో జరిగిన కొన్ని ఘర్షణల తో కథ ఉంటుంది. మా చిత్రాన్ని త్వరలో విడుదల చెయ్యాలి అనుకుం టున్నాము త్వరలోనే మిగతా విషయాలు తెలియజేస్తాము అని అన్నారు. నటీనటులురాజా రవీంద్ర, శ్రీకాంత్ అయ్యంగార్, శివ చందు, యశస్విని, మొయిన్ ,మోహిత్, నీల ప్రియా, కదంబరి కిర ణ్, మాణిక్ రెడ్డి, అనంతబాబు ,విజయమ్మ , హర్ష వర్ధన్, తదితరులు

# “ది ట్రయల్” ఆకట్టుకుంటుంది`

### దర్శకుడు రామ్ గన్ని



స్పందన పల్లి, యుగ్ రామ్, వంశీ కోటు లీడ్ రోల్స్ లో నటించిన సినిమా ''ది ట్రయల్''. ఈ సినిమాను ఎస్ఎస్ ఫిలింస్, కామన్ మ్యాన్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మించాయి. స్మృతి సాగి, శ్రీనివాస నాయుడు కిల్లాడ నిర్మించారు. సుదర్శన్ రెడ్డి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. ''ది ట్రయల్'' చిత్రాన్ని టాలీవుడ్ ఫస్ట్ ఇంటరాగేటివ్ ఫిల్మ్ గా రూపొందించారు దర్శకుడు రామ్ గన్ని. ఈ సినిమా ఈ నెల 24న థియేటర్స్ ద్వారా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు రామ్ గన్ని ''ది ట్రయల్'' సినిమా హైలైట్స్ ఇంటర్వ్యూలో తెలిపారు.` నా పూర్తి పేరు రామానాయుడు గన్ని. మాది వైజాగ్. కాలేజ్ లో చదువుకుంటున్నప్పటి నుంచి సినిమాల మీద ఇంట్రెస్ట్ ఉండేది. ఎస్ ఐ పరీక్ష రాసి జైళ్ల శాఖలో డిప్యూటీ జైలర్ గా సెలెక్ట్ అయ్యాను. 2012 నుంచి 22 వరకు పదేళ్లు ఆ జాబ్ చేశాను. సినిమాల మీద ప్యాషన్ తో ఆ జాబ్ కు రిజైన్ చేసి ఇండస్ట్రీకి వచ్చాను. సాధారణంగా జాబ్ వదులుకుని సినిమాల్లోకి వస్తామంటే ఎవరూ ఒప్పుకోరు. కానీ నా ప్యాషన్ చూసి కుటుంబ సభ్యులు నాకు సపోర్ట్ చేశారు. ఇక్కడికి వచ్చి సెహరీ సినిమాకు డైరెక్షన్ డిపార్ట్ మెంట్ లో వర్క్ చేశాను. అప్పుడే ''ది ట్రయల్'' కథ రాసుకోవడం ప్రారంభించా. `డిప్యూటీ జైలర్ గా నా పదేళ్ల కెరీర్ లో ఎన్నో క్రైమ్ ఇన్సిడెంట్స్ గురించి, ఆ క్రైమ్స్ చేసి ఖైదీలుగా ఉన్న వారి కథలను విన్నాను. వాటి ఇన్సిపిరేషన్ ''ది ట్రయల్'' కథలో కొంత ఉంది గానీ మొత్తం ఒకరి లైఫ్ స్టోరి కాదు. ఫారిన్ లో జరిగిన కొన్ని ఇన్సిడెంట్స్ మన దగ్గర అన్వయించుకుంటే ఎలా ఉంటుందని ఫిక్షనల్ గా రాసుకున్న స్టోరి ఇది. ` ''ది ట్రయల్'' సినిమాను టాలీవుడ్ ఫస్ట్ ఇంటరాగేటివ్ ఫిల్మ్ అని ఎందుకు అంటున్నాం అంటే..ఇప్పటిదాకా మన సినిమాల్లో ఇంటరాగేషన్ సీన్స్ ఉన్నాయి గానీ మొత్తం సినిమా ఇంటరాగేషన్ మీద తీయలేదు. ''ది ట్రయల్'' సినిమాలో ఇంటరాగేషన్ రూమ్ నుంచి కథ మొదలై...అదే గదిలో ముగుస్తుంది.` మీరు ''ది ట్రయల్'' సినిమా ట్రైలర్ లో చూసినట్లు ఒక జంట తమ ఫస్ట్ వెడ్డింగ్ యానివర్సరీ సెలబ్రేషన్స్ జరుపుకుంటారు. అబ్బాయి ఒక సర్ ప్రైజ్ ఉంది కళ్లు మూసుకోమని చెబుతాడు. ఆ అమ్మాయి కళ్లు తెరిచే లోగా అబ్బాయి బిల్డింగ్ మీద నుంచి కిందపడి చనిపోతాడు. అతనిది హత్యా, ఆత్మహత్యా అనే అంశంతో కథ ఇంట్రెస్టింగ్ గా సాగుతుంది. ఇంటరాగేషన్ ఆఫీసర్ విచారణ చేస్తున్నది ఒక మహిళ ఎస్ ఐని అయితే వారి మధ్య సంభాషణ ఎంత టఫ్ గా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి అంశాలు ఆసక్తికరంగా ఉంటాయి.` మొదట ''ది ట్రయల్'' సినిమాను ఓటీటీలో రిలీజ్ చేద్దామని అనుకున్నాం. అయితే ఓటీటీకి ఇవ్వాలంటే థియేటర్ రిలీజ్ కంపల్సరీ అంటున్నారు. మా సినిమాకు విచారణ అని పేరు పెట్టుకోవచ్చు కానీ ది ట్రయల్ అనేది యాప్ట్ అనిపించింది. మా సినిమాలో డిఫరెంట్ లొకేషన్స్ ఉంటాయి. సేవ్ ది క్యాట్, అకిరా కురసోవా రూపొందించిన రాషోమన్ వంటి సినిమాల్లో భార్య భర్తలు ఇద్దరే ఉన్నప్పుడు భర్త చనిపోతే.. ఆ కేసులో విచారణ చేయాల్సింది కేవలం భార్యనే. ఎందుకంటే ఆ టైమ్ లో అక్కడున్న సాక్షి ఆమె మాత్రమే. అకిరా కురసోవా రాషోమన్ సినిమాలో ఆ భార్యను ఇంటరాగేట్ చేస్తున్నప్పుడు భర్త డైరీ చదువుతుంటారు. ఆ డైరీలోని అంశాల ఆధారంగా క్వశ్చన్ చేసినప్పుడు ఇచ్చే ఆన్సర్ తో బ్యాక్ గ్రౌండ్ సీన్స్ మారిపోతుంటాయి.



## ‘పారిజాత పర్వం’ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల

**చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రలలో వనమాలి క్రియేషన్స్ బ్యానర్ పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహిధర్ రెడ్డి, దేవేష్ నిర్మిస్తున్న హిలేరియస్ క్రైమ్ కామెడీ ఎంటర టైనర్ ‘పారిజాత పర్వం’. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం టైటిల్ లుక్ పోస్టర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది.ఈ రోజు మేకర్స్ ‘పారిజాత పర్వం’ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా ఇంట్రస్టింగా వుంది. పోస్టర్ లో చైతన్యరావు చేతిలో గన్ తో షాకింగ్ గా చూస్తూ కనిపించారు. ‘కిడ్నాప్ ఈజ్ ఏన్ ఆర్ట్’ అనే ట్యాగ్ లైన్ వున్న పోస్టర్ లో చైతన్యతో పాటు సునీల్, శ్రద్దా దాస్, మాళవిక సతీశన్, వైవా హర్ష, శ్రీకాంత్ అయ్యంగార్ డిఫరెంట్ లుక్స్ లో కనిపించడం చాలా క్యురియాసిటీని పెంచింది. త్వరలోనే మేకర్స్ కాన్సెప్ట్ టీజర్ ని విడుదల చేయనున్నారు.బాల సరస్వతి కెమరామెన్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి ‘రీ’ సంగీతం అందిస్తున్నారు. సశాంక్ వుప్పుటూరి ఎడిటర్ గా ఉపేందర్ రెడ్డి ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి అనంత సాయి సహ నిర్మాత.తారాగణం: సునీల్, శ్రద్ధా దాస్, చైతన్య రావు, మాళవిక సతీశన్, వైవా హర్ష, శ్రీకాంత్ అయ్యంగార్, సురేఖ వాణి, సమీర్ , గుండు సుదర్శన్ , జబర్దస్త్ అప్పారావు, టార్జాన్ , గడ్డం నవీన్, తోటపల్లి, మధు, జబర్దస్త్ రోహిణి**

### రణబీర్ కపూర్, సందీప్ రెడ్డి వంగా

# వైల్డ్ రైడ్ యాక్షన్

**సాగా ‘యానిమల్’ ట్రైలర్ నవంబర్ 23న విడుదల**



రణ్‌బీర్ కపూర్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ సాగా ‘యానిమల్’ ట్రైలర్ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ వచ్చింది. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఒక ఇంటెన్స్ ఇమేజ్ ని షేర్ చేస్తూ ట్రైలర్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ప్రేక్షకులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్న వైల్డ్ రైడ్ ‘యానిమల్’ ట్రైలర్ నవంబర్ 23న విడుదల కానుంది. దర్శకుడు షేర్ చేసిన ఫోటోలో రణబీర్ కపూర్ చిత్రంలోని తన పాత్రలో టెర్రిఫిక్ గా కనిపించారు. ఈ ఇంటెన్స్ విజువల్ అభిమానుల అంచనాలు మరింతగా పెంచింది. ట్రైలర్ అనౌన్స్ మెంట్ పోస్టర్ పై అభిమానులు చాలా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ''ఒకే ఫ్రేమ్‌లో లెజెండ్స్'' అంటూ తమ తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తున్నారు. మేకర్స్ ఇప్పటివరకు విడుదల చేసిన యానిమల్ ప్రీ`టీజర్, టీజర్, పాటలు.. ప్రతి ప్రమోషనల్ కంటెంట్ సినీ ప్రేక్షకులను ఎంతగానో ఉత్సాహపరిచింది. ఒక్కో ప్రోమో సినిమాకు సంబంధించిన విభిన్న కోణాలను ప్రజెంట్ చేసింది. మరో 3 రోజుల్లో విడుదల కానున్న ట్రైలర్ నెక్స్ట్ లెవల్ లో ఉండబోతుంది.'యానిమల్'లో రణ్‌బీర్ కపూర్ కు జోడిగా రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుంది. అనిల్ కపూర్, బాబీ డియోల్, త్రిప్తి డిమ్రి ఇతర ప్రముఖ తారాగణం. ఈ చిత్రాన్ని భూషణ్ కుమార్ డ క్రిషన్ కుమార్ టి`సిరీస్, ప్రణయ్ రెడ్డి వంగా భద్రకాళి పిక్చర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించాయి. ఈ చిత్రం డిసెంబర్ 1న హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం 5 భాషల్లో గ్రాండ్ గా విడుదల కానుంది. తారాగణం: రణబీర్ కపూర్, అనిల్ కపూర్, రష్మిక మందన్న, బాబీ డియోల్, త్రిప్తి దిమ్రి



# అడివి శేష్ ‘ఉ2’లో హీరోయిన్ గా బనితా సంధు

అడివి శేష్ అప్ కమింగ్ మూవీ ఉ2 కోసం అభిమానులను చాలా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ఫస్ట్‌లుక్ ఈ సినిమా పై అంచనాలు పెంచింది. తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్ ని అనౌన్స్ చేశారు. గూడాచారి ‘ఉ2’ లో అడివి శేష్ కు జోడిగా బనితా సంధు నటిస్తోందని మేకర్స్ తెలియజేశారు. ఉ2.. మేజర్, కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2 మేకర్స్ నుంచి వస్తున్న యాక్షన్ స్పై థ్రిల్లర్. ఇలాంటి ప్రతిభావంతులైన నటీనటులు స్టార్ కాస్ట్ లో చేరడంతో చిత్రం బిగ్గెస్ట్ ఎంటర్ టైనర్ అవుతుందని హామీ ఇచ్చింది. అక్టోబర్, సర్దార్ ఉదమ్ వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకుంది బనిత. అంతేకాదు, ఆమె ప్రస్తుతం హిందీ, ఇంగ్లీష్, పంజాబీ పరిశ్రమలలో పని చేస్తున్నారు. ఉ2 లో సరికొత్త పాత్రలో ఆమెను చూడటానికి అభిమానులు ఉత్సాహంగా వున్నారు. దీని గురించి బనితా మాట్లాడుతూ.. ఇది నా మొదటి పాన్`ఇండియా చిత్రం. ఇటువంటి అద్భుతమైన, విజనరీ టీమ్‌తో కలసి పని చేయడం చాలా ఆనందంగా వుంది. ఇది నేను ఇంతకు ముందు చేయని భిన్నమైన పాత్ర. ప్రేక్షకులు నన్ను పూర్తిగా కొత్త అవతార్‌లో చూడబోతున్నారు. దీని కోసం ఎదురుచూస్తున్నాను. ఈ సినిమాలో పని చేయడం క్రియేటివ్ గా చాలా ఆనందాన్ని ఇస్తోంది'' అన్నారు అడివి శేష్ మాట్లాడుతూ.. ఉ2 వరల్డ్ కి బనితాను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను. అద్భుతమైన కొలాబరేషన్ కోసం ఎదురు చూస్తున్నాను'' అన్నారు. వినయ్ కుమార్ సిరిగినీడి దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై టిజి విశ్వ ప్రసాద్, అభిషేక్ అగర్వాల్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.

# చంద్రబాబుకు బెయిల్ మంజూరు

### 28న జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదు
### 30న ఏసీబీ కోర్టుకు హాజరు కావాలి



తెలంగాణ వీణ, విజయవాడ : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు ఊరట లభించింది. స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు తరపు లాయర్ల వాదనలతో హైకోర్టు ఏకీభవించింది. చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ టి.మల్లికార్జునావు తీర్పు వెల్లడిరచారు. ఈ నెల 28న రాజమహేంద్రవరం జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. అయితే ఈ నెల 30న ఏసీబీ కోర్టు ముందు చంద్రబాబు హాజరుకావాలని ఆదేశించారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్పై వాదనలు గురువారం (ఈనెల 17న) ముగియడంతో తీర్పును ఉన్నత న్యాయస్థానం రిజర్వు చేసింది. చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, దమ్మాలపాటి శ్రీనివాస్.. సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకరరెడ్డి వాదనలు వినిపించారు. తాజాగా సోమవారం బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు తీర్పును వెలువరించింది.

**30న ఏసీబీ కోర్టుకు హాజరు కావాలి**

స్కిల్ డెవలప్మెంట్ కేసులో మాజీ సీఎం, టీడీపీ అదినేత చంద్రబాబుకు భారీ ఊరట లభించింది. ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. అనారోగ్య కారణాలతో ఈ కేసులో ఇప్పటికే మధ్యంతర బెయిల్ పై ఉన్న ఆయనకు పూర్తి బెయిల్ మంజూరు చేస్తూ న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జున్ రావు తీర్పు వెలువరించారు. ఈ నెల 28న చంద్రబాబు రాజమహేంద్రవరం జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. మధ్యంతర బెయిల్ మంజూరు సమయంలో విధించిన షరతులు ఈ నెల 28 వరకే వర్తిస్తాయని, 29 నుంచి రాజకీయ ర్యాలీలు, సభలు, ప్రెస్ మీట్లలో చంద్రబాబు పాల్గొనవచ్చని న్యాయమూర్తి తెలిపారు. అయితే, ఈ నెల 30న ఏసీబీ కోర్టు ముందు చంద్రబాబు హాజరు కావాలని ఆదేశించారు. చికిత్సకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టులో అందించాలని సూచించారు. సెప్టెంబర్ 9న స్కిల్ కేసులో చంద్రబాబును ఏపీ సీఐడీ అరెస్ట్ చేయగా పలుమార్లు బెయిల్ పై విచారణలు వాయిదా పడ్డాయి. అనంతరం, అనారోగ్య కారణాల రీత్యా ఆయనకు చికిత్స కోసం అక్టోబర్ 31న 4 వారాల మధ్యంతర బెయిల్ హైకోర్టు మంజూరు చేసింది. ఈ క్రమంలో ప్రస్తుతం చంద్రబాబు షరతులతో కూడిన బెయిల్ పై బయట ఉండగా పూర్తి బెయిల్ మంజూరైంది.

**ఎప్పుడెప్పుడు ఏం జరిగిందంటే.?**

స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు హయాంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ ఏపీ సీఐడీ సెప్టెంబర్ 9న ఆయన్ను అరెస్ట్ చేసింది. అదే రోజు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది.సెప్టెంబర్ 22 వరకూ రిమాండులో ఉన్న చంద్రబాబును, 2 రోజుల పాటు సీఐడీ కస్టడీకి అప్పగించారు. అనంతరం సెప్టెంబర్ 24న మరోసారి బాబుకు రిమాండ్ విధించిన కోర్టు అక్టోబర్ 5 వరకూ దాన్ని కొనసాగించింది. అనంతరం విచారణ అనంతరం అక్టోబర్ 19 వరకూ చంద్రబాబుకు జ్యుడీషియల్ రిమాండ్ ను ఏసీబీ న్యాయస్థానం పొడిగించింది. అనంతరం అనారోగ్య కారణాల దృష్ట్యా అక్టోబర్ 31న చంద్రబాబుకు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఏపీ హైకోర్టు తీర్పు ఇచ్చింది. సుమారు 4 వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం, నవంబర్ 24న సాయంత్రం చంద్రబాబు సరెండర్ కావాలని ఆదేశించింది. ఆయనకు అందించిన వైద్యం వివరాలను నివేదికలో సమర్పించాలని ఆదేశించింది. స్కిల్ కేసులో సీఐడీ ప్రధాన ఆరోపణలివే 2014 ? 19లో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో యూనివర్సిటీలు, ఇంజినీరింగ్ కాలేజీలు కలిపి మొత్తం 40 చోట్ల 'స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు' ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అందుకోసం రూ.3,611.05 కోట్లతో సీమెన్స్, డిజైన్‌టెక్ సంస్థలతో ఏపీఎస్ఎస్‌డీసీ ఒప్పందం కుదుర్చుకుంది. సీమెన్స్, డిజైన్ టెక్ సంస్థ గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద 90 శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులు సమకూర్చాలి. ఈ మేరకు 2017 జూన్ 30న జీవో 4ను టీడీపీ ప్రభుత్వం జారీ చేసింది. కానీ జీవో 4కు విరుద్ధంగా ఒప్పందం చేసుకునేలా ఏపీఎస్ఎస్‌డీసీ డైరెక్టర్‌గా ఉన్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కె.లక్ష్మీ నారాయణ, ఎండీ?సీఈవోగా ఉన్న గంటా సుబ్బారావు చక్రం తిప్పారని సీఐడీ ఆరోపించింది. రూ.100 స్టాంప్ పేపర్‌పై ఒప్పందం చేసుకున్నారు. అందులో తేదీ కూడా వేయలేదని సీఐడీ చెప్పింది. రూ.3,611.05 కోట్ల విలువ మేరకు కాంట్రాక్టును ఎలా నిర్ధారించారన్నదీ కూడా లేదని సీఐడీ చెబుతోంది. సీమెన్స్, డిజైన్ టెక్ సంస్థలు సమకూర్చాల్సిన 90 శాతం నిధులను ఏ విధంగా లెక్కించారన్నదీ చెప్పనే లేదు. సంబంధిత మొత్తం వేయాల్సిన చోట ఖాళీగా వదిలేశారని సీఐడీ ఆరోపించింది. జీవో ప్రకారం 90 శాతం నిధులు వెచ్చించాలన్న విషయాన్ని సీమెన్స్, డిజైన్ టెక్ కంపెనీలు పట్టించుకోలేదు. అయినా సరే ప్రభుత్వం మాత్రం తన వాటాగా చెల్లించాల్సిన 10 శాతం నిధులను జీఎస్టీతో సహా మొత్తం రూ.371 కోట్లు చెల్లించేసింది. అసలు పనులు చేయకుండానే నిధులు ఎలా చెల్లిస్తారని అప్పటి ఆడిట్ అకౌంటెంట్ జనరల్ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసినా సరే చంద్రబాబు ప్రభుత్వం పట్టించు కోలేదని సీఐడీ ఆరోపించింది.

## జనవరి 22న అయోధ్య రామమందిరంలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన

**ప్రతిష్ఠాపన రోజున దేశవ్యాప్తంగా దీపోత్సవం.. వేడుకలు**
**ఫిబ్రవరి 22 వరకు దేశవ్యాప్తంగా ఉన్న భక్తులకు రామ్‌లల్లా దర్శనం**



తెలంగాణ వీణ, అయోధ్య : అయోధ్య రామమందిరంలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపనకు ముహూర్తం ఖరారైంది. జనవరి 22న మధ్యాహ్నం 12.20 గంటలకు కార్యక్రమం జరుగనున్నది. ప్రధాని నరేంద్ర మోదీ మృగశిర నక్షత్రంలో అభిజీత్ ముహూర్తంలో 12.20 గంటలకు రామ్‌లల్లాకు రాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేయనున్నారు. అయితే, కార్యక్రమానికి అంతర్జాతీయ స్థాయి ప్రచారం కల్పించేందుకు సాకేత్ నిలయంలో సంఫ్ు పరివార్ సమావేశం జరిగింది. వేడుకల ప్రచారాన్ని నాలుగు దశలుగా విభజించి ముందుకు తీసుకెళ్లాలని భేటీలో నిర్ణయించారు. ఇందులో మొదటి దశ కార్యక్రమం ఆదివారం నుంచి ప్రారంభం కాగా.. డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నది. కార్యక్రమం కార్యాచరణ ప్రణాళికను తయారు చేయనున్నారు.ఇందుకు స్టీరింగ్ కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. జిల్లా, బ్లాక్ స్థాయిలో పది మందితో కూడిన బృందాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే అయోధ్య రామమందిరం ఉద్యమానికి చెందిన కరసేవకులను సైతం ఈ బృందాల్లో చేర్చుకోనున్నారు. ఇక జనవరి ఒకటో తేదీ నుంచి రెండో దశ ప్రచారం ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ పది కోట్ల కుటుంబాలకు అక్షతలు, రామ్‌లల్లా చిత్రపటం, కరపత్రం అందజేయనున్నారు. ప్రతిష్ఠాపన రోజున దీపోత్సవం జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేయనున్నారు. జనవరి 22న మూడో దశలో దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు. నాలుగో దశలో దేశవ్యాప్తంగా ఉన్న భక్తులకు రామ్‌లల్లా దర్శనం కల్పించే యోచనలో ఉన్నారు. రిపబ్లిక్ డే నుంచి ఫిబ్రవరి 22 వరకు కొనసాగనున్నది.

## వేగంగా సొరంగం తీసివేత పనులు

తెలంగాణ వీణ, డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్ సొరంగం వద్ద రెస్క్యూ ఆఫరేషన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా తీశారు. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామికి కాల్ చేసి మాట్లాడారు. శిథిలాల కింద చిక్కుకున్న 41 కార్మికుల గురించి అడిగి తెలుసుకున్నారు. దాదాపు వారం రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ మేరకు ప్రధాని మోదీ ప్రస్తుత పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి కార్యాలయం ఈ విషయం వెల్లడిరచింది. ''ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామితో ఫోన్‌లో మాట్లాడారు. సహాయక చర్యలపై ఆరా తీశారు. రెస్క్యూ ఆపరేషన్‌కు అవసరమైన ఎక్విప్‌మెంట్, మిగతా సౌకర్యాలు కల్పించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నాయి''

**` ప్రధాని నరేంద్ర మోదీ**

ఇప్పటికే భారీ డ్రిల్లింగ్ మెషీన్‌లు సిల్క్యారా టన్నెల్ వద్దకు చేరుకున్నాయి. కార్మికులను సేఫ్‌గా బయటకు తీసుకొచ్చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు అధికారులు. లోపల ఉన్న కార్మికులకు ఆహారం, ఆక్సిజన్ అందించేందుకు 6 ఇంచుల పైప్‌లైన్‌ని ఏర్పాటు చేసింది. వాళ్లను బయటకు తీసుకొచ్చేందుకు అన్ని మార్గాల్లోనూ ప్రయత్నిస్తున్నాయి రెస్క్యూ టీమ్స్. ఇప్పటికే 8 రోజులుగా ఆపరేషన్ కొనసాగుతోంది. బృందం ఇప్పటికే వర్టికల్ డ్రిల్లింగ్ కూడా ప్రయత్నిస్తోంది. ఇంటర్నేషనల్ టన్నెలింగ్ ఎక్స్‌పర్ట్ ఆర్నాల్డ్ డిక్స్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెస్క్యూ ఆపరేషన్‌కి సహకారం అందిస్తున్నారు. కార్మికులను బయటకు తీసుకొచ్చేందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఇతర నిపుణుల సలహాలు తీసుకుంటూ రెస్క్యూ ఆపరేషన్ చేపడుతున్నట్టు చెప్పారు ఆర్నాల్డ్. ప్రస్తుతానికి ఈ ఆపరేషన్ సానుకూలంగానే సాగుతోందని తెలిపారు.

## బైకు కాలువలో పడి వ్యక్తి మృతి



తెలంగాణ వీణ, ఏలూరు : కొల్లేటి కోట పెద్దింటిలమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ కైకలూరు మండల వడ్ల కూటి తిప్ప గ్రామానికి చెందిన సైదు దుర్గారావు పెద్ద కుమారుడు సైదు అశోక్ (31) ఆదివారం రాత్రి ఏలూరు మండలం కలకుర్రు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో ఆదివారం అర్ధరా త్రి మృతి చెందాడు.మృతుడు ద్విచక్ర వాహనం పై వడ్ల కూటి తిప్పనుండి ఏలూరు వస్తుండగా కలకుర్రు మహేశ్వరపురం గ్రామాల మధ్యలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి రహదారి ప్రక్కనున్న కాలువలో పడి మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న స్థానికులు మృత దేహాన్ని బయటకు తీసి పోస్ట్ మార్టం కై ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న ఎం ఎల్ సి జయ మంగళ వెంకట రమణ, వడ్డీ కార్పొరేషన్ డైరెక్టర్ మండల కొండలరావు, ప్రముఖ కొల్లేరు వై సి పి నేత మోరు రామరాజు, కొల్లేరు సొసైటీ మాజీ అధ్యక్షులు సైదు సత్యనారాయణ, ముంగర సంజీవ్ కుమార్, ఘంటసాల పెద్దిరాజు, ప్రత్తి కోళ్ల లంక సర్పంచ్ ఘంటసాల మహాలక్ష్మీరాజు, పలువురు కైకలూరు.మండవల్లి మండలాలకు చెందిన కొల్లేటి సంఘ పెద్దలు, .నాయకులు ఏలూరు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని మృతుడు అశోక్ కి నివాళులర్పించారు.పెద్ద కొడుకును కోల్పోయిన దుర్గారావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేసారు.

## అగ్నిప్రమాదంలో దగ్ధమైన ఆటోమొబైల్ షాపు

తెలంగాణ వీణ, గన్నవరం :గన్నవరం లోని స్థానిక సినిమా థియేటర్స్ సెంటర్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ లలో ప్రమాదవశాత్తు ఆటోమొబైల్ షాపులో అగ్నిప్రమాదం జరిగింది. శ్రీ శ్రీనివాస ఆటోమొబైల్ షాపు యజమాని మడతల గురువా రెడ్డి గా గుర్తించారు. గన్నవరం బీట్ పోలీసుల సహాయంతో సమాచారం అందుకున్న గన్నవరం అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలాన్ని చేరుకుని మంటలను అదుపు చేశారు. ఘటనలో ఆటోమొబైల్ షాపులోని స్పేర్ పార్ట్స్ సామాన్లు పూర్తిగా దగ్ధమైయాయి. అర్ధరాత్రి కావడంతో మూసివేసిన ఆటోమొబైల్ షాప్ లో ఒక్కసారిగా మంటలు చెలరాగడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. సంఘటన స్థలానికి చేరుకున్న గన్నవరం పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.



## బెయిల్ వస్తే నిర్దోషి అయిపోతారా



తెలంగాణ వీణ, విజయవాడ : చంద్రబాబు తనకు ఆరోగ్య సమస్యలు ఉన్నా యని రిపోర్టులు క్రియేట్ చేసుకొని స్కిల్ డెవలప్ మెంట్ కేసులో రెగ్యులర్ బెయిల్ పొందారని ప్రభు త్వ సలహాదారు సజ్జల రామక్రిష్ణా రెడ్డి ఆరోపించారు. స్కిల్ డెవలప్ మెం ట్ కేసులో విషయం పరం గా తమకు ఎలాంటి సం బంధం లేదని వారు నిరూపించుకోవడం లేదని అన్నారు. ఎంత సేపూ వ్యవస్థలను మేనేజ్ చేసుకొని ఆరోగ్య సమస్యలు వచ్చాయని చెప్పి కోర్టులను కూడా మభ్యపెడుతున్నారని సజ్జల ఆరోపించారు. చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ ఇవ్వడంపై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామక్రిష్ణా రెడ్డి స్పందించారు. తాను మాజీ సీఎం అని, వయసు పైబడిరదని చెప్పుకుంటూ సానుభూతి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ రెగ్యులర్ బెయిల్ సాయంతో సత్యం గెలిచింది, అసత్యంపై యుద్ధం మొదలు కాబోతుందనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తారని అన్నారు.టీడీపీ నేతలు స్కిల్ డెవలప్ మెంట్ కేసు గురించి మాట్లాడకుండా, ఆ కేసులో తమకు ఎలాంటి సంబంధం లేదని నిరూపించుకునే ప్రయత్నం లేకుండా మిగతా వాటిపై ఆధారపడుతున్నారని అన్నారు. జైలులో దోమలు ఉన్నాయని, ఆరోగ్యం బాగోలేదని, గుండె సమస్యలు ఉన్నాయని, చర్మ సమస్యలు వచ్చాయని, 70 ఏళ్ల వ్యక్తిని ఇబ్బంది పెడుతున్నారనే ప్రజల్ని తప్పుదోవపట్టిస్తున్నారని సజ్జల రామక్రిష్ణా రెడ్డి అన్నారు. చంద్రబాబుకు బెయిల్ రాగానే ఆయన నిర్దోషి అని టీడీపీ నేతలు వాదిస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు విజయ యాత్ర చేస్తామని అంటున్నారని, అనారోగ్యంతో ఉంటే ఎలా చేస్తారని సజ్జల నిలదీశారు. బెయిల్ మాత్రమే వచ్చింది. ఆంధ్ర ప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి ఏపీ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. చంద్రబాబుకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు వారాల పాటు అనారోగ్యం కారణంగా మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇక, ఇదే కేసులో భాగంగా ఇవాళ ఏపీ హైకోర్టు మరో విచారణ చేసింది. ఈ మేరకు కీలక తీర్పును వెల్లడిరచింది. రెగ్యులర్ గా చంద్రబాబు నాయుడికి బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది.ఇక, ఈ మొత్తం వ్యవహారంపై ఇవాళ ట్విట్టర్ వేదికగా మంత్రి అంబటి రాంబాబు స్పందించారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు వచ్చింది బెయిల్ మాత్రమే.. ఆయనను నిర్ధోషి అని ప్రకటించలేదు అనే విషయం గుర్తుపెట్టుకోవాలని మంత్రి అంబటి రాంబాబు ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. కోర్టు ఇచ్చిన తీర్పును శిరసా వహించాల్సిన టీడీపీ నేతలు తమ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై, పార్టీపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే.. తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. అయితే, చంద్రబాబు నాయుడిపై ఏపీ సీఐడీ అధికారులు ఇప్పటికే 8 కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం ఏపీ స్కిల్ స్కామ్ కేసుకు సంబంధించి మాత్రమే హైకోర్టు రెగ్యులర్ బెయిల్ ఇచ్చింది. కానీ, ఇదే కేసుకు సంబంధించి హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ చంద్రబాబు సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించారు.

## పూణెలో రొమాన్స్ స్కాం

ముంబై, నవంబర్ 20, (న్యూస్ పల్స్)అది డేటింగ్ యాప్.. ఏదో సరదాగా పిన్ చేశాడు.. అంతే ఓ అమ్మాయి కనెక్ట్ అయ్యింది.. ఫొటో పెట్టింది.. అది ఒరిజినల్.. అందంగా ఉంది.. అంతకు మించి చాలా స్మార్ట్ గా ఉంది. మాటలు కలిశాయి.. డేటింగ్ యాప్ కావటంతో ఒకే అన్నాడు కుర్రోడు.. అంతే 24 గంటల్లో జీవితం తలకిందులు ఏమీ కాలేదు.. బాగా బుద్ధి వచ్చింది.. తన అనుభవాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నాడు బాధితుడు.. 10 లక్షల మంది దీన్ని షేర్ చేయటంతో వైరల్ అయ్యింది.. ఇంతకీ వివరాలు ఏంటీ అంటారా.. అందులోకే వెళతున్నాం..అది మహారాష్ట్ర.. పూణె. మీట్ అండ్ రిఫ్రెష్.. టేబుల్ డేటింగ్ అన్నమాట.. గార్ల్ ఫ్రెండ్ లేనోళ్లకు సాయంత్రం పూట సరదాగా మూడు, నాలుగు గంటలు ఏ రెస్టారెంట్ లోనో.. బార్ లోనే చిట్ చాట్ అన్నమాట.. అలాంటి డేటింగ్ యాప్ లోకి వెళ్లాడు ఓ కుర్రోడు.. ఓ అమ్మాయి కనెక్ట్ అయ్యింది. ఈవినింగ్ ఆ పబ్ లో కలుద్దాం అని చెప్పింది. ఓకే అన్నాడు. సెంటు కొట్టుకుని శుభ్రంగా రెడీ అయ్యి.. హీరో లెక్క వెళ్లాడు.. టేబుల్ రెడీ.. అమ్మాయి వచ్చింది.. సూపర్ గా ఉంది.. కాకపోతే కొంచెం ఫాస్ట్.. ఏది ఏమైనా వెంట వెంటనే చెప్పాలి.. నాన్చుడు వద్దు అని అమ్మాయి అనటంతో.. ఇంకా ఖుషీ అయ్యాడు. వచ్చీ రాగానే.. హుక్కా ఆర్డర్ చేసింది.. అది 10 వేల రూపాయలు.. వైన్ బాటిల్ ఆర్డర్ చేసింది అది 15 వేల రూపాయలు.. స్పెషల్ గా వైన్ గ్లాస్ చెప్పింది అది 15 వందల రూపాయలు.. చిల్లీ పొటాటో, క్రిస్పీ కార్న్, వాటర్ బాటిల్ ఇలా చకచకా చెప్పేసింది.. ఫుల్ గా మందు కొట్టింది. మనోడు రెండు పెగ్గులు తాగేలోపు అక్కడ ఫుల్ బాటిల్ ఖాళీ.. బిల్లు వచ్చింది. మొత్తం 23 వేల రూపాయలు.. షాక్.. మైండ్ బ్లాంక్.. ఇంత బిల్లు ఏంటీ.. హుక్కా 10 వేలు ఏంటీ.. వైన్ బాటిల్ 15 వేలు ఏంటీ నిలదీశాడు..లోపల నున్న అపరిచితురాలు బయటకు వచ్చింది. బిల్లు కట్టలేదు అనుకో పార్కింగ్ లో ఉన్న నీ కారు పగిలిపోతుంది.. నీ కారు నెంబర్ తెలుసు కాబట్టి.. ఆర్టీవోలో అడ్రస్ కనుక్కుని.. ఇంటికొచ్చి 50 వేలు వసూలు చేస్తాం.. నీ డేటింగ్ యాప్ డీటెయిల్స్ మీ ఫ్యామిలీ మెంబర్స్ కు పంపిస్తాం.. అసలు నువ్వు ఈ పబ్ నుంచి ఎలా బయటకు వెళతావో చూస్తాం అంటూ వార్నింగ్ ఇచ్చింది.. అప్పటికీ మనోడు బుర్రకు తెలిసింది.. ఇదంతా పబ్ లోని కొందరు వెయిటర్స్ అండ్ ఈ అమ్మాయి ఆడిన డ్రామా అని.. ఏమీ చేయలేక బిల్లు కట్టి బయటకు వచ్చి.. దమ్ము కొట్టి వెళ్లిపోయాడు. కాకపోతే తనకు జరిగిన అన్యాయం.. పూణెలో జరుగుతున్న కొత్త తరహా మోసాలు మరొకరికి జరగకూడదని.. తన అనుభవాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నాడు.. ఇప్పటికే 10 లక్షల మంది కనెక్ట్ అయ్యారు.. బ్రో.. పోతేపోయింది 23 వేలు మాత్రమే.. ఇంకా ముందుకు వెళ్లి ఉంటే.. టూర్ వేసి ఉంటే 2 లక్షలు పోయేవి అంటూ సానుభూతి వ్యక్తం చేస్తున్నారు...

## రాజస్థాన్ లో భర్తల కోసం భార్యల ప్రచారం

తెలంగాన వీణ, జైపూర్ : రాజస్తాన్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. గెలుపే లక్ష్యంగా పైచేయి సాధించేందుకు అభ్యర్థులు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రచారపర్వంలో కేవలం అభ్యర్థులు మాత్రమే కాకుండా వారి కుటుంబసభ్యులు సైతం ప్రజల మద్దతు కూడగట్టుకొనేందుకు ఇల్లిల్లూ తిరుగుతున్నారు. దక్షిణ రాజస్తాన్ లోని ఉదయ్‌పూర్‌తో పాటు మేవాడ్, వగడ్ ప్రాంతాలలోని రాజ్‌సమంద్, చిత్తోడ్‌గఢ్, దుంగార్‌పూర్, బాన్స్‌వాడా, ప్రతాప్‌గఢ్‌ల్లోని 28 అసెంబ్లీ స్థానాల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల్లో ఏడుగురికి ఇద్దరు భార్యలున్నారు. వారంతా భర్తల గెలుపు కోసం ప్రచారంలో బిజీగా ఉన్నారు.ప్రతాప్‌గఢ్‌లో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులకు ఇద్దరేసి భార్యలున్నారు. ఈ అభ్యర్థుల భార్యలిద్దరూ ఇటీవల జరిగిన కర్వా చౌత్ పండుగను కలిసి ఉత్సాహంగా జరుపుకున్నారు. అంతేగాక ఇటీవల దాఖలు చేసిన నామినేషన్ పత్రాల్లోనూ ఈ ఏడుగురు అభ్యర్థులందరూ తమ ఇద్దరు భార్యల గురించి పేర్కొన్నారు.వీరిలో ఉదయ్‌పూర్ జిల్లాలోని వల్లభ్‌నగర్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి ఉదయ్‌లాల్ డాంగి, ఖేర్వారా నుంచి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ దయారామ్ పర్మార్, రaాడోల్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి హీరాలాల్ దరంగి, ప్రతాప్‌గఢ్ జిల్లాలోని ప్రతాప్‌గఢ్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి హేమంత్ మీనా, కాంగ్రెస్ అభ్యర్థి రాంలాల్ మీనాల భార్యలు పోలింగ్ తేదీ సమీపిస్తుండడంతో ప్రజల మధ్యకు వెళ్లి తమ తమ భర్తలకు అనుకూలంగా మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు.అంతేగాక వగడ్ ప్రాంతంలోని బాన్స్‌వాడా జిల్లా గర్హి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి కైలాశ్ చంద్ర మీనా, ఘటోల్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నానాలాల్ నినామాకు కూడా ఇద్దరేసి భార్యలు ఉన్నారు. హిందూ వివాహ చట్టం ప్రకారం ఒక వివాహం మాత్రమే చెల్లుబాటు అయినప్పటికీ, రాజస్తాన్ గిరిజనులలో బహుభార్యత్వం ఆచారం ఇప్పటికీ కొనసాగుతోంది.




# టీమ్ ఆఫ్ ద వరల్డ్ కప్ ను ఎంపిక చేసిన ఐసీసీ... కెప్టెన్ గా మనోడే!

**ముగిసిన వరల్డ్ కప్ టోర్నీ**

**11 మందితో జట్టును ప్రకటించిన ఐసీసీ**

**రోహిత్ శర్మకు కెప్టెన్సీ**

**కోహ్లీ, కేఎల్ రాహుల్, బుమ్రా, జడేజా, షమీలకు స్థానం**

భారత్ లో 45 రోజుల పాటు సాగిన వరల్డ్ కప్ సంరంభం నిన్నటితో ముగిసింది. అక్టోబరు 5 నుంచి నవంబరు 19 వరకు క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించిన ఐసీసీ మెగా టోర్నీ అనేక రికార్డులకు వేదికగా నిలిచింది. రచిన్ రవీంద్ర వంటి పలువురు కొత్త బ్యాటర్లు, గెరాల్డ్ కోట్జీ, దిల్షాన్ మధుశంక వంటి కొత్త బౌలర్లు ఈ టోర్నీ ద్వారా వెలుగులోకి వచ్చారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, ట్రావిస్ హెడ్, లబుషేన్, డారిల్ మిచెల్, కేన్ విలియమ్సన్ వంటి టాప్ బ్యాట్స్ మెన్... షమీ, బుమ్రా, సిరాజ్, స్టార్క్, హేజెల్ వుడ్, ఆడమ్ జంపా, కుల్దీప్ యాదవ్, జడేజా వంటి బౌలర్లు టోర్నీలో తమదైన ముద్ర వేశారు. ఆఫ్ఘనిస్థాన్ పై గ్లెన్ మ్యాక్స్ వెల్ విధ్వంసక సెంచరీ, కివీస్ పై సెమీస్ లో 7 వికెట్ల ప్రదర్శన సహా షమీ వికెట్ల వేట ఈ టోర్నీలో హైలైట్ గా నిలుస్తాయి.ఇక అసలు విషయానికొస్తే... ఐసీసీ టీమ్ ఆఫ్ ద వరల్డ్ కప్ ను ఎంపిక చేసింది. ఈ జట్టుకు రోహిత్ శర్మను కెప్టెన్ గా పేర్కొన్నారు. ఐసీసీ జట్టులో కోహ్లీ, కేఎల్ రాహుల్, బుమ్రా, షమీ, జడేజా కూడా ఉన్నారు. అయితే ఈ టోర్నీలో సెంచరీల మోత మోగించిన కివీస్ యువ సంచలనం రచిన్ రవీంద్రకు ఈ జట్టులో చోటు లభించలేదు. అంతెందుకు, ఫైనల్లో సెంచరీతో టీమిండియాకు విజయాన్ని దూరం చేసిన ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ ను కూడా ఐసీసీ పట్టించుకోలేదు.

**జట్టు సభ్యుల వివరాలు...**

రోహిత్ శర్మ (కెప్టెన్), క్వింటన్ డికాక్, విరాట్ కోహ్లీ, డారిల్ మిచెల్, కేఎల్ రాహుల్, గ్లెన్ మ్యాక్స్ వెల్, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, దిల్షాన్ మధుశంక, ఆడమ్ జంపా, మహ్మద్ షమీ, గెరాల్డ్ కోట్జీ (12వ ఆటగాడు).




## టీమిండియా ఓటమితో గుండెపోటుకు గురై మరణించిన ఆంధ్రా టెక్కీ

**తిరుపతి జిల్లాలో విషాద ఘటన**

**నిన్న టీమిండియా, ఆసీస్ జట్ల మధ్య వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ఓడిపోయాక కన్నీటితో మైదానాన్ని వీడిన రోహిత్ శర్మ**

**తీవ్ర భావోద్వేగాలకు లోనై కుప్పకూలిన జ్యోతికుమార్ యాదవ్**



వరల్డ్ కప్ లో వరుస విజయాలతో అభిమానుల్లో ఆశలు రేకెత్తించిన టీమిండియా... ఫైనల్లో ఆసీస్ చేతిలో ఓడిపోవడం అభిమానులకు మింగుడుపడడంలేదు. టీమిండియాదే కప్ అని గట్టిగా నమ్మిన అభిమానులు మ్యాచ్ ఫలితంతో హతాశులయ్యారు. ఏపీకి చెందిన ఓ టెక్కీ టీమిండియా ఓటమిని తట్టుకోలేక గుండెపోటుకు గురై మరణించాడు. తిరుపతి జిల్లా దుర్గసముద్రం గ్రామానికి చెందిన జ్యోతికుమార్ యాదవ్ (32) ఓ సాఫ్ట్ వేర్ ఇంజినీర్. నిన్న వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ చూస్తూ ప్రాణాలు విడిచాడు. మ్యాచ్ ముగిశాక టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కన్నీటితో మైదానాన్ని వీడడం టీవీలో చూసిన జ్యోతికుమార్ తీవ్ర భావోద్వేగాలకు లోనయ్యాడు. ఆ తర్వాత కుప్పకూలిపోయాడని కుటుంబ సభ్యులు వెల్లడించారు. అతడిని వెంటనే తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించామని, అప్పటికే అతడు మరణించినట్టు డాక్టర్లు నిర్ధారించారని తెలిపారు. జ్యోతికుమార్ తండ్రి టీటీడీ విశ్రాంత ఉద్యోగి. త్వరలోనే జ్యోతికుమార్ పెళ్లి చేయాలని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. అంతలోనే ఈ ఘటన జరగడంతో వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

## ఆస్ట్రేలియా విజయానికి సుప్రీంకోర్టు మాజీ జడ్జి చెప్పిన కారణం వింటే మతిపోవడం ఖాయం!

**వరల్డ్ కప్ ఫైనల్లో ఓటమిపాలైన టీమిండియా**

**రికార్డు స్థాయిలో 6వ సారి వరల్డ్ కప్ కైవసం చేసుకున్న ఆస్ట్రేలియా**

**ఆసీస్ విజయానికి మహాభారత రోజులకు ముడేసిన జస్టిస్ కట్జూ**



దేశ న్యాయవ్యవస్థలో జస్టిస్ మార్కండేయ కట్జూ ఎంతో ప్రముఖ వ్యక్తిగా గుర్తింపు పొందారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి గానూ, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ గానూ వ్యవహరించారు. తన అభిప్రాయాలను నిక్కచ్చిగా వెల్లడిస్తారని ఆయనకు పేరుంది. అటువంటి జస్టిస్ మార్కండేయ కట్జూ వరల్డ్ కప్ ఫైనల్లో ఆస్ట్రేలియా విజయానికి చెప్పిన కారణం వింటే మతిపోవడం ఖాయం. ఆస్ట్రేలియా విజయానికి మహాభారత కాలం నాటి రోజులకు ఆయన ముడేసిన తీరు దిమ్మదిరిగేలా చేస్తుంది.
"ఆస్ట్రేలియా గడ్డ ఆనాడు పాండవులు తమ అస్త్రాలు భద్రపరుచుకునే కేంద్రంగా ఉండేది. అప్పట్లో దాన్ని 'అస్త్రాలయ' అని పిలిచేవారు. ఆస్ట్రేలియన్లు వరల్డ్ కప్ నెగ్గడానికి అసలైన కారణం ఇదే" అని జస్టిస్ మార్కండేయ కట్జూ ట్వీట్ చేశారు. దీనిపై నెటిజన్ల స్పందన మామూలుగా లేదు. కట్జూపై తలోరకంగా స్పందిస్తున్నారు.


## షమీని ఆప్యాయంగా దగ్గరికి తీసుకున్న ప్రధాని మోదీ

**వరల్డ్ కప్ ఫైనల్లో ఓటమిపాలైన టీమిండియా**

**టీమిండియా డ్రెస్సింగ్ రూమ్ లో సీరియస్ వాతావరణం**

**ఆటగాళ్లను ఓదార్చిన ప్రధాని మోదీ**

**కృతజ్ఞతలు తెలిపిన షమీ**





వరల్డ్ కప్ లో టీమిండియా ఆడిన మొదటి మ్యాచ్, చివరి మ్యాచ్ ఆస్ట్రేలియాతోనే. ఆసీస్ పై గెలుపుతో వరల్డ్ కప్ ప్రస్థానం ప్రారంభించి, ఓటమితో ముగించింది. అయితే, ఓడిపోయింది ఫైనల్లో కావడంతో టీమిండియా ఆటగాళ్ల వేదన అంతా ఇంతా కాదు. అహ్మదాబాద్ లో నిన్న మ్యాచ్ ముగిశాక టీమిండియా డ్రెస్సింగ్ రూంలో సీరియస్ వాతావరణం నెలకొంది. మెడల్ సెర్మనీలో ఆటగాళ్ల ముఖాలపై నవ్వు కనిపించినా, గుండెల్లో బాధ సుడులు తిరుగుతోంది. ఈ సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ డ్రెస్సింగ్ రూమ్ లోకి అడుగుపెట్టారు. ఆటగాళ్ల మనసులు తేలికపరిచేందుకు ప్రయత్నించారు. ముఖ్యంగా, తీవ్ర విచారంలో ఉన్న పేసర్ మహ్మద్ షమీని ఆప్యాయంగా దగ్గరికి తీసుకుని హృదయానికి హత్తుకున్నారు. వీపుపై చేయి వేసి వాత్సల్యంతో నిమురుతూ షమీని ఊరడించారు. దీనికి సంబంధించిన ఫొటోను షమీ సోషల్ మీడియాలో పంచుకున్నాడు. మోదీ... కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతోనూ ప్రత్యేకంగా మాట్లాడారు.
"దురదృష్టవశాత్తు నిన్న మాకు కలిసి రాలేదు. ఈ టోర్నీ ఆసాంతం టీమిండియాకు, నాకు మద్దతుగా నిలిచిన అభిమానులందరికీ కృతజ్ఞతలు. ప్రత్యేకంగా మా డ్రెస్సింగ్ రూమ్ లోకి వచ్చి మాలో స్ఫూర్తిని ఇనుమడింపజేసిన ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. మేం తప్పకుండా పుంజుకుంటాం" అని షమీ ట్వీట్ చేశాడు.

## ఇంతకీ షమీ మాజీ భార్య ఇన్ స్టాగ్రామ్ పోస్టు టీమిండియా గురించేనా...?

**వరల్డ్ కప్ ఫైనల్లో టీమిండియా ఓటమి**

**ఇన్ స్టాగ్రామ్ రీల్స్ లో పోస్టు చేసిన షమీ మాజీ భార్య హసీన్ జహాన్**

**హసీన్ పోస్టుపై సోషల్ మీడియాలో చర్చ**



వరల్డ్ కప్ ఫైనల్లో టీమిండియా ఓటమి నేపథ్యంలో పేసర్ మహ్మద్ షమీ మాజీ భార్య హసీన్ జహాన్ పెట్టిన సోషల్ మీడియా పోస్టు వైరల్ అవుతోంది. హసీన్ జహాన్ తాజాగా ఇన్ స్టాగ్రామ్ రీల్స్ లో ఓ పోస్టు పెట్టింది. అందులో హసీన్ జహాన్ కనిపిస్తుండగా, మంచి మనసున్న వాళ్లే అంతిమంగా విజయం సాధిస్తారు అంటూ బ్యాక్ గ్రౌండ్ లో ఓ డైలాగ్ వినిపిస్తుంది. అయితే, ఈ రీల్ ఎవరిని ఉద్దేశించి అనేది చర్చనీయాంశంగా మారింది. ఆమె టీమిండియాను ఉద్దేశించి ఈ పోస్టు పెట్టింది అంటూ పలువురు నెటిజన్లు స్పందిస్తున్నారు. షమీపై కోపం ఉంటే ఇలాంటి పోస్టు పెట్టాలా...? అని కొందరు అభిప్రాయపడుతున్నారు. కొన్నాళ్లుగా షమీ, హసీన్ జహాన్ వేర్వేరుగా ఉంటున్నారు. షమీపై తీవ్ర ఆరోపణలు చేయడం ద్వారా హసీన్ జహాన్ అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. షమీ మెరుగైన క్రికెటర్ లా పేరు తెచ్చుకున్నట్టే మంచి మనిషిగా ఉండుంటే తమ జీవితాలు ఇలా ఉండేవి కావని హసీన్ జహాన్ ఇటీవల పేర్కొంది.

## వరల్డ్ కప్ ట్రోఫీపై కాళ్లు పెట్టుకుని కూర్చున్న మిచెల్ మార్ష్... సర్వత్రా ఆగ్రహం


**వరల్డ్ కప్ నెగ్గిన ఆస్ట్రేలియా జట్టు**

**ఆసీస్ డ్రెస్సింగ్ రూంలో మిన్నంటిన సంబరాలు**

**వరల్డ్ కప్ పట్ల అమర్యాదగా ప్రవర్తించిన మార్ష్**

**ఫొటో పంచుకున్న ఆసీస్ సారథి కమిన్స్**

ఆసీస్ జట్టు వరల్డ్ కప్ గెలిచాక వాళ్ల డ్రెస్సింగ్ రూంలో సంబరాలు మామూలుగా లేవు! బీర్లు పొంగిపొర్లినట్టు సమాచారం! పలు ఫొటోల్లో ఆసీస్ ఆటగాళ్ల చేతుల్లో బీరు సీసాలు దర్శనమిచ్చాయి. అయితే అన్నిటికంటే ఒక ఫొటో అందరి ఆగ్రహావేశాలకు కారణమైంది. అది మిచెల్ మార్ష్ ఫొటో. చేతిలో మినీ బీరు సీసాతో ఉన్న మార్ష్... ఎదురుగా వరల్డ్ కప్ ట్రోఫీని పెట్టుకుని దానిపై కాళ్లు బారజాపి కూర్చోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. మరీ అంత కండకావరం పనికిరాదని, మార్ష్ ఎంతటి అహంకారంతో ఉన్నాడో స్పష్టంగా తెలుస్తోందని నెటిజన్లు మండిపడుతున్నారు. ఐసీసీ ట్రోఫీకి ఎంతో గౌరవం అంటుందని, అలాంటి ట్రోఫీ పట్ల మార్ష్ అమర్యాదకరంగా వ్యవహరించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీ చర్య పట్ల సిగ్గుపడుతున్నాం మిచెల్ మార్ష్ అంటూ తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. ఇంకెవరైనా ఈ ఫొటోను పోస్టు చేసి ఉంటే ఇది ఫేక్ ఫొటో అయ్యుండొచ్చని భావించేవాళ్లు. కానీ ఈ ఫొటో షేర్ చేసింది సాక్షాత్తు ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్. కమిన్స్ తన ఇన్ స్టాగ్రామ్ స్టోరీస్ లో మార్ష్ ఫొటోను పొందుపరిచాడు. దాంతో ఇది వైరల్ అయింది.




## ఆసీస్ తో టీ20 మ్యాచ్ కోసం విశాఖ చేరుకున్న టీమిండియా ఆటగాళ్లు!

**టీమిండియా, ఆసీస్ జట్ల మధ్య 5 టీ20లు**

**నవంబరు 23 నుంచి డిసెంబరు 3 వరకు మ్యాచ్ లు**

**తొలి మ్యాచ్ కు విశాఖ ఆతిథ్యం...**

**హైదరాబాదులో 5వ టీ20 మ్యాచ్**

ఈ నెల 23 నుంచి ఆస్ట్రేలియాతో టీమిండియా 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ లో తొలి మ్యాచ్ కు ఏపీ తూర్పు తీర నగరం విశాఖపట్నం ఆతిథ్యమివ్వనుంది. కాగా, ఈ సిరీస్ కోసం పలువురు టీమిండియా ఆటగాళ్లు వైజాగ్ చేరుకున్నారు. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్, తిలక్ వర్మ, ముఖేశ్ కుమార్, అర్షదీప్ సింగ్, జితేశ్, రింకూ సింగ్ తదితరులు విశాఖలో అడుగుపెట్టారు. కాగా, ఈ సిరీస్ లో టీమిండియాకు సూర్యకుమార్ యాదవ్ సారథ్య బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. వరల్డ్ కప్ లో ఆడిన టీమిండియాలోని చాలామంది ఆటగాళ్లకు ఈ సిరీస్ నుంచి విశ్రాంతి ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో రుతురాజ్ గైక్వాడ్, యజువేంద్ర చహల్, సంజు శాంసన్, వాషింగ్టన్ సుందర్, రాహుల్ త్రిపాఠి, ప్రసిద్ధ్ కృష్ణ వంటి ఆటగాళ్లకు చాన్స్ లభిస్తుందని భావిస్తున్నారు. అంతేకాదు, సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో పరుగుల వెల్లువ సృష్టించిన రియాన్ పరాగ్ ఆస్ట్రేలియాతో సిరీస్ కు ఎంపికయ్యే అవకాశాలున్నాయి. కాగా, ఈ సిరీస్ లో టీమిండియా కోచ్ గా వీవీఎస్ లక్ష్మణ్ వ్యవహరిస్తారని తెలుస్తోంది. టీమిండియా ప్రధాన కోచ్ రాహుల్ ద్రావిడ్ పదవీకాలం ఈ వరల్డ్ కప్ తో ముగియనుంది.





# బర్రెలక్క పాపులారిటీ మామూలుగా లేదుగా

మహబూబ్ నగర్, నవంబర్ 20, (న్యూస్ పల్స్) బర్రెలక్క ఇన స్ప్రెషన్‌తో ఓ పాటను కూడా రాసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. దీంతో ఈ పాట కూడా దుమ్ము రేపుతోంది. బర్రెలక్క ధైర్యం చూడరా.. పాలకులకు బుద్ధి చెప్పరా అంటూ సాగిన పాట ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది.హాయ్ ఫ్రెండ్స్.. నేను మీ బర్రెలక్కను అంటూ నిత్యం సోషల్ మీడియా ద్వారా నెటిజన్లను, తన ఫాలోవర్లను పలకరిస్తుంది శిరీష. కేవలం ఒక్క వీడియోతో కేసీఆర్ సర్కార్‌కు చుక్కలు చూపించింది శిరీష. ఎంత చదివినా సర్టిఫికెట్లు మాత్రమే వస్తాయి.. నోటిఫికేషన్లు రావు.. అందుకే నేను మా అమ్మను అడిగి నాలుగు బర్రెలు కొనుక్కున్న.. రోజుకు రూ300 సంపాదన గ్యారెంటీ.. బంగారు తెలంగాణలో చదువుకోవడం కన్నా బర్రెలు కాసుకోవడం నయం అంటూ చేసిన వీడియో సంచలనంగా మారింది. బర్రెలక్కగా ఫేమస్ అయిన ఈ శిరీష టాక్ ఆఫ్ తెలంగాణ ఎలక్షన్స్‌గా మారింది.ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన శిరీష దళిత బిడ్డ. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగ డుతూ శిరీష చేసిన వీడియో సోషల్ మీడియాను ఒక ఊపు ఊపింది. అటూ ఇటూ తిరిగి ఈ వీడియో తెలంగాణ సర్కార్ కంట పడిరది. ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయించు కునేందుకు శిరీష కోర్టుల చుట్టూ తిరుగుతోంది. కానీ ఎంత ప్రయత్నించినా కేసులు కొట్టుడు పోలేదు.కేసు కొట్టివేయించుకు నేందుకు శిరీష చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. దీంతో విసిగిపోయిన శిరీష తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ వేసింది. దీంతో ఇప్పుడు సోషల్ మీడియాలో శిరీష మరింత ఫేమస్ అయింది. ఆడపిల్ల, దళిత బిడ్డ అయి ఉండి కూడా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న తీరును సోషల్ మీడియాలో నిరుద్యోగులు, వివిధ పార్టీలన నేతలు వైరల్ చేస్తున్నారు.ఇక నామినేషన్ల ఉప సంహరణ పూర్తి కావడం, కొల్హాపూర్ బరిలో బర్రెలక్క నామినేషన్ ఉప సంహరించుకోక పోవడంతో ఇప్పుడు మీడియా దృష్టి అంతా ఆమెపై పడిరది. శిరీష ఇంటర్వ్యూ కోసం యూట్యూబ్ చానెళ్లతోపాటు మెయిన్ స్ట్రీం మీడియా కూడా శిరీష ఇంటికి క్యూ కడుతోంది. ఇంట ర్వ్యూలతోపాటు తన ఇన్‌స్ట్రాగ్రాం ఖాతాలో కూడా శిరీష ఒకటే విషయం చెబుతున్నారు. తాను ఎన్నికల్లో ప్రచారం చేసుకోలే నని, ప్రధాన పార్టీల అభ్యర్థులకు తగినట్లుగా ప్రచారం చేసేంత డబ్బు తనవద్ద లేదని చెబుతోంది. నిరుద్యోగులు, యువకులు ఆలోచించి ఓటు వేయాలని కోరుతోంది. దీంతో కోట్లు పెట్టినా రాని పబ్లిసిటీ.. ఇప్పుడు బర్రెలక్కకు వస్తోంది.ఇక బర్రెలక్క ఇన స్ప్రెషన్‌తో ఓ పాటను కూడా రాసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. దీంతో ఈ పాట కూడా దుమ్ము రేపుతోంది. బర్రెలక్క ధైర్యం చూడరా.. పాలకులకు బుద్ధి చెప్పరా అంటూ సాగిన పాట ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. మరోవైపు కొల్హాపూర్ అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఫ్రీ పబ్లి సిటీతోపాటు, యువత ఆలోచనలో పడడంతో ఓటర్లు ఎన్నికల నాటికి ఏం చేస్తారో అని ఆందోళన చెందుతున్నారు. శిరీష



కొల్హాపూర్ అభ్యర్థుల గెలుపు ఓటములను మార్చుడం ఖయం అని విశ్లేషకులు కూడా అంటున్నారు.ఇక శిరిష తండ్రి చిన్నప్పుడే వదిలేసి పోయాడు. దీంతో తల్లి తన ముగ్గురు ఆడపిల్లలను పోషిస్తోంది. చిన్న హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఇలాంటి శిరీష చిన్న వీడియో పెట్టినందుకు పోలీసులు కేసు పెట్టడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయిఇదిలా ఉంటే.. కొల్హాపూర్ బరిలో ఉన్న శిరీషకు ఎన్నికల సంఘం విజిల్ గుర్తు కేటాయించింది. ఇప్పుడు ఈ విజిల్ సౌండ్ అక్కడి నుంచి పోటీ చేస్తున్న మూడు ప్రధాన పార్టీటల అభ్యర్థులకు దడ పుట్టిస్తోంది. బీఆర్ఎస్ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు ఆందోళన చెందుతున్నారు. ఈ రెండు పార్టీల అభ్యర్థులు లక్షల రూపాయలు ప్రచారం కోసం ఖర్చు చేస్తుంటే.. బర్రెలక్కకు మాత్రం ఫ్రీగా పబ్లిసిటీ వస్తోంది. సోషల్ మీడియాలో శిరీష పోస్టు చేస్తున్నవీడియోలకు నిత్యం వేల వ్యూస్ వస్తున్నాయి. అభ్యర్థుల సోషల్ మీడియా ఖాతాల్లో వారిని పలకరించిన వారే లేరు. వీరికి వెయ్యి వ్యూస్ కూడా రావడం లేదుఇక శిరీష పాపులారిటీ ఏ రేంజ్‌కు చేరిందటే.. ఆమె సోషల్ మీడియా ఫాలోవర్లు మిలియన్లకు చేరాయి. నిత్యం ఆమె పోస్టు చేస్తున్న వీడియోలపై వేల మంది స్పందిస్తు న్నారు. తమకు ఓటు కొల్హాపూర్‌లే లేదని చాలా మంది బాధప డుతున్నారు. శిరీష గెలవాలని ఆకాంక్షిస్తున్నారు. కొల్హాపూర్ ఓటర్లంతా శిరీషను గెలిపించాలని నెటిజన్లు సూచిస్తున్నారు. ఫాలోవర్లంతా ఓటర్లు కాకపోవడంతో బాధపడుతున్నారు.ఇక ఎన్నికల్లో శిరీష ప్రభావం బీఆర్ఎస్ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డిపైనే పడుతుందని చాలా మంది అంటున్నారు. ఎందుకంటే.. ఆమె కోపమంతా బీఆర్ఎస్ ప్రభుత్వంపైనే. మరోవైపు పోలీసులు ఆమెపై కేసు నమోదు చేసినప్పుడు ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి కనీసం మాట్లాడలేదు. కేసు కొట్టివేయించే ప్రయత్నం చేయలేదు. దీంతో బర్రెలక్కకు పడే ఓట్లలో మెజారిటీ బీఆర్ఎస్‌కు చెందినవే అవుతాయని విశ్లేషకులు అంటున్నారు.

### పెరుగుతున్న మద్దతు

సోషల్ మీడియా ద్వారా ప్రాచుర్యం పొంది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కర్నె శిరీష అలియస్ బర్రెలక్కకు మద్దతు పెరుగుతోంది. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా శిరీష పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఆమె ఎన్నికల ప్రచారం కోసం పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు శనివారం రూ.లక్ష విరాళం పంపించారు. ఈ సందర్భంగా ఆమెకు తన అభినందనలు తెలిపారు. కులమ తాలకు అతీతంగా యువత ఎన్నికల్లో పోటీ చేయాలని, డబ్బు, కానుకల ప్రభావం లేకుండా గెలవాలని ఆకాంక్షించారు. సామాజిక మాధ్యమాల ద్వారా యువత సహకారంతో ఆమెను గెలిపించాలని కోరారు. ఫలితం ఎలా వచ్చినా.. నిరుత్సాహప డొద్దని, బీఈడీ వంటి కోర్సులు చదువుకోవాలని, పోటీ పరీక్ష లకు వెళ్లాలన్న ఆలోచన ఉంటే శిరీషకు తాను అండగా ఉంటా నన్నారు. సోషల్ మీడియాలో ఎంతో చురుకుగా ఉండే శిరీష అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బీకాం డిగ్రీ చేసింది. చదువు కున్నా ఉద్యోగం రాకపోవడంతో గేదెలు కాస్తుండటంతో బర్రెల క్కగా పేరుపొందింది.



# సంజయ్ ప్రచారాలకు తరలొస్తున్న జనాలు

### మంగళ హారతులతో ఘన స్వాగతాలు

తెలంగాణ వీణ, జగిత్యాల : బీఆర్ ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలకు ఘన స్వాగతాలు అందిస్తున్నాయి. గత కొద్దిరోజులుగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రచారాలకు, కార్నర్ మీటింగులకు ప్రజలు భారీగా తరలివస్తు బ్రహ్మరథం పడుతున్నారు సోమవారం జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ, సోమన్‌పెల్లి, సంఘంపెల్లి, హబ్సీపూర్, తక్కల్లపెల్లి గ్రామాల్లో జగిత్యాల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్ సోమవారం కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి పనులు, అందించిన సంక్షేమ కార్య క్రమాల గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి రెండో సారి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నిర్వహించిన కార్నరల్ మీటింగ్‌లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షానే ఉందని పెంచిన పెన్షన్‌లు, కళ్యాణలక్ష్మీ, ఒంటరి మహిళలు, బీడీ కార్మిలకు పెన్షన్‌లు, బడుల్లో సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం వంటి పథకాలే బీఆర్ఎస్ పేదల పక్షపాతి అని రుజువు స్తున్నాయన్నారు. 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్, 40ఏండ్ల నుండి ఉన్న జీవన్‌రెడ్డి పేదల గురించి ఎందుకు ఆలోచించ లేదని ప్రశ్నించారు...పేదింటి ఆడబిడ్డల పెండ్లికి ఆర్థిక సహాయం చేయాలనే ఆలోచన ఎందుకు రాలేదు, మేం పదేండ్ల నుండి కళ్యాణలక్ష్మీ అమలు పరుస్తుంటే మీకు ఇప్పుడు యాదికచ్చిందా. ఇన్నేండ్లేంచేసిండ్రని ప్రశ్నించారు. ఏ దిక్కూలేని ఒంటరి మహిళలకు రూ. 2 వేల పింఛన్ ఇస్తున్నామని, గతంలో వీరిని ఎవరూ పట్టించుకో లేదన్నారు. ఎవరూ అడుగకున్నా రైతు బంధు, రైతు బీమా, కళ్యాణలక్ష్మీ, షాదీముబా రక్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. పెన్షన్ రాని మహిళలందరికి సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా పెన్షన్ అందిస్తామని, ఎటువంటి ఆధారం లేని వారికి కేసీఆర్ బీమా పేరుతో రూ. 5 లక్షల బీమాను అందిస్తామన్నారు. గుర్రాజ్‌పెల్లి నుండి గొల్లపెల్లి వరకు రోడ్డు వేయించామని బ్రిడ్జీని నిర్మించామన్నారు. గతంలో కరంటు ఎట్లుండెనో అందరు గుర్తుంచుకోవాలని కరంటు కష్టాలు మల్లా రావద్దంటే బీఆర్ఎస్నే గెలిపించాలని కోరారు. జగిత్యాల నియోజకవర్గంలో అన్ని గ్రామాలను, అన్ని వర్గాలను అభివృద్ధి చేశాము...మేము ఉత్త మాటలు మాట్లాడమని చేసిన పనులు కండ్ల ముందే కనపడుతున్నాయని చేసిందే చెబుతున్నామని, చెప్పింది చేసి చూపిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ రావు, ఎల్లారెడ్డి, సందీప్ రావు, దావా సురేష్, బాలముకుందం, రవీందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మంథని కోట ఎవరిది?

కరీంనగర్, తెలంగాణ వీణ : అది బ్రాహ్మణుల కోట.. స్వాతంత్యం వచ్చినప్పటి నుంచి గోదావరి తీరాన ఉన్న ఈ నియోజకవర్గంలో బ్రాహ్మణులదే ఆధిపత్యం.. గుడులు, గోపురాలు.. ఆ కాళేశ్వరుడి సన్నిధానం ఉన్న ఈ మంథని నియోజకవర్గంలో 'బ్రాహ్మణులే' గెలుపు ఓటములను శాసించారు. ఆ సామాజిక వర్గానికి చెందిన వాళ్లే ఎమ్మెల్యేలుగా గెలుస్తూ వచ్చారు. అలాంటి బ్రాహ్మణుల ఆధిపత్యం చెలాయిస్తున్న కోటలో ఒక బీసీ వచ్చాడు. పీవీ నర సింహారావు, శ్రీపాదరావు, శ్రీధర్‌బాబులు ఎమ్మెల్యే లుగా కొనసాగుతున్న బ్రాహ్మణ ఆధిపత్యానికి 2014లో చెక్ పెట్టారు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన పుట్ట మధు.. కాంగ్రెస్‌లో రాజకీయ ప్రస్తానం ప్రారంభించారు. తర్వాత పరిణామాలతో టీడీపీలో చేరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ తరపున జెడ్పీటీసీగా పోటీచేసి ఘన విజయం సాధించి మొదటి సారి బ్రాహ్మణ ఆధిపత్యానికి చెక్ పెట్టారు. తర్వాత ప్రజారాజ్యంలో చేరి 2099లో ఆ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేశారు. కానీ, బ్రాహ్మణుల ఆధిపత్యంతో ఓడిపోయారు. తర్వాత వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ క్రమంలో మంథని పంచాయతీ ఎన్నికల్లో తన భార్య పుట్ట మధును గెలి పించుకున్నారు. మరోసారి మంథనిపై పట్టు నిలుపు కున్నారు. ఈ క్రమంలో 2014లో తెలంగాణ ఏర్పడ డంతో వెంటనే టీఆర్ఎస్‌లో చేరారు.జనరల్ స్థానం అయిన మంథనిలో బీసీ బిడ్డ అయిన పుట్ట మధుకు కేసీఆర్ టికెట్ ఇచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబె ట్టారు. అప్పటికే శ్రీధర్‌బాబు మంత్రిగా ఉన్నారు. ఈసారి ఎలాగైనా చెక్ పెట్టాలని కేసీఆర్ మంథనిలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. దీనికితోడు పుట్ట మధు బీసీ బిడ్డగా అన్నివర్గాలను కలుపుకుపోయారు. ఒక్క ఛాన్స్ ఇస్తే అభివృద్ధి చేసి చూపుతానని హామీ ఇచ్చారు. అప్పటికే ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, ఆయన సోదరుడు శ్రీనుబాబు తీరుతో విసిగిపోయిన మంథని ప్రజలు బీసీ బిడ్డ పుట్ట మధుకు పట్టం కట్టారు. ఈ



ఎన్నికల్లో పుట్ట మధు 80 వేలకు పైగా ఓట్లు రాగా, శ్రీధర్‌బాబుకు 65 వేల ఓట్లు మాత్రమే వచ్చాయి.అయితే మారిన రాజకీయ పరిణామాలు, పుట్టమధుపై చేసిన తప్పుడు ప్రచారం 2018లో మళ్లీ పుట్ట మధును గెలిపించలేదు. ఈసారి శ్రీధర్‌బాబుకే పట్టం కట్టారు. రాష్ట్రమంతా టీఆర్ఎస్ గాలి ఉన్నా.. మంథని ప్రజలు మాత్రం మార్పు కోరుకున్నారు. చిన్నచిన్న పొరపాట్లు మంథనిలో పుట్ట మధు ఓటమికి కారణమయ్యాయి. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పుట్ట మధు జెడ్పీటీసీగా పోటీచేశారు. కేసీఆర్ ఆశీర్వాదంతో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ అయ్యారు. అదే సమయంలో ఆయన భార్య పుట్ట శైలజను మంథని మున్సిపాలిటీ తొలి చైర్‌పర్సన్‌గా గెలిపించుకుని మంథనిపై పట్టు సాధించారు. జెడ్పీ చైర్మన్‌గా నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారు. మంథని మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేయించారు. ప్రభుత్వ సహకారంతో కోట్ల రూపాయ లతో అభివృద్ధి చేశారు. ఈ క్రమంలో ఈసారి బీఆర్ఎస్ తరఫున మళ్లీ పోటీ చేయబోతున్నారు. ఈసారి కూడా అగ్రవర్ణ శ్రీధర్‌బాబుతో తలపడుతు న్నారు.మంథనిలో శ్రీధర్‌బాబు ఎమ్మెల్యే అయితే.. ఆయన సోదరుడు శ్రీనుబాబు షాడో ఎమ్మెల్యే అన్న టాక్ ఉంది. ఏం చేయాలన్న శ్రీనుబాబు అనుమతి ఉండాలని అంటారు. అభివృద్ధి పనుల్లో కమిషన్ ఇవ్వనిదే పని మొదలు కాదన్న టాక్ ఉంది. పంచా యతీలు, సెటిల్‌మెంట్లు చేస్తారని స్థానికంగా అభిప్రాయం ఉంది. ఈ నేపథ్యంలో ఈసారి బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలు ఐక్యత చాటాలని, నోట్ల కట్టలను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణంపాఠం చెప్పాలని, చారిత్రకంగా ప్రసిద్ధి చెందిన మంథని గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయాలని పుట్ట మధు పిలుపునిచ్చారు.ఇప్పటికే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. మరోపు పుట్ట మధు కూడా ఊరూరా ప్రచారం చేస్తున్నారు. ఇంత కుముందు ప్రజా ఆశీర్వాద పాదయాత్ర నిర్వహిం చారు. మీ ఎమ్మెల్యే మీకోసం పేరుతో ఊరూరా.. వాడ వాడల పాదయాత్ర చేశారు. ఇప్పుడు కూడా మంథని నియోజకవర్గంలో 45 ఏండ్లు కాంగ్రెస్సే అధి కారంలో ఉందని, బలహీనవర్గాల ను అణగదొక్కింది. ఇక్కడ బీసీ సామాజిక వర్గం నుంచి ఎదిగిన నేతను తానేనని, తనను గెలిపించాలని కోరుతున్నారు. ప్రజల నుంచి కూడా మంచి స్పందన వస్తోంది.మం థని ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే వెయ్యి కోట్లతో అభివృద్ధి చేస్తానని ఇటీవల సీఎం ప్రకటించారు. ఇప్పుడు ఇదే నినాదాన్ని పుట్ట మధు ప్రజల్లోకి తీసుకె ళ్తున్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యం అన్న ధీమా క్రమంగా పెరుగుతోంది.మరోవైపు మంథనిలో తనను గెలిపిస్తే స్థానికంగా ఉంటానని, శ్రీధర్‌బాబు గెలిస్తే హైదరాబాద్ పోతాడని వివరిస్తున్నాడు. ఎన్నికల సమయంలోనే డబ్బుల కట్టలతో మంథనికి వస్తున్నాడని ఆరోపిస్తున్నారు. తాను ఇక్కడ పుట్టిన బిడ్డగా ఎమ్మెల్యేగా అయినా, జెడ్పీ చైర్మన్‌గా అయినా నిత్యం ప్రజల మధ్యే ఉంటున్నానని పేర్కొంటున్నారు. ఓటు వేసేముందు ఆలోచించాలని కోరుతున్నారు.మంథనిలో 2003 నుంచి శ్రీధర్‌బాబు, పెట్ట మధు మధ్యనే పోటీ జరుగుతోంది. అగ్రవర్ణ ఆధిపత్యంపై అలుపెరుగని పోరాటం చేసిన పుట్ట మధు 2014లో శ్రీధర్‌బాబును తొలి దెబ్బ తీశారు. 2018లో ఓడిపోయినా జనంలోనే ఉన్నారు. జెడ్పీ చైర్మన్‌గా మధు, మున్సిపల్ చైర్‌పర్సన్‌గా శైలజ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కా రానికి నిరంతరం కృషి చేశారు. దీంతో ఈసారి మళ్లీ మధు గాలి వీస్తోందని స్థానికంగా చర్చ జరుగు తోంది.పుట్ట మధు మంథని కోసం సొంత మేనిఫెస్టో రూపొందించుకున్నారు. గెలిచాక అనేక కార్యక్ర మాలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్న. ఈ నియోజవకర్గంలో ఎక్కువగా పేదలే ఉన్నందున ప్రతీ ఏడాది ఆడ పిల్లలకు సామూహిక వివాహాలు చేయిం చాలని, హైదరాబాద్‌లో చదువుకునే మంథని వాసులకు సొంతంగా హాస్టల్ వసతి కల్పిస్తానని, గూడులేని పేదలకు ప్రభుత్వం గృహలక్ష్మి కింద ఇళ్లు నిరించి ఇస్తానని, సొంత డబ్బులతో కూడా పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెబుతున్నారు.

# కేసీఆర్ రుణం తీర్చుకోవాలి

### నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత

తెలంగాణ వీణ, పెద్దపల్లి : సంక్షేమ పథకాలతో నిరుపే దల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రుణం తీర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైం దని నిజామాబాద్ ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి అధ్య క్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం రాత్రి పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని జెండా కూడలిలో నిర్వ హించిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసి రుణం తీర్చుకోవాలన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి దాసరి మనోహరన్న ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కొట్లాడి సాధిం చుకున్న తెలంగాణలో 200 రూపాయలు ఉన్న పింఛన్లు మొదట వెయ్యి రూపాయలకు 2018లో రెండు వేలకు పెంచుకున్నామన్నారు మూడోసారి అధి కారంలోకి రాగానే 5000 లకు పెంచుకుంటామ న్నారు. మనోహరన్నని గెలిపించగానే ప్రతీ మహిళకు నెలకు 3000 రూపాయలు అందిస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించ డంతో పాటు ఐదు లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తామన్నారు. ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామని, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ని ఎమ్మెల్యేగా దాసరి మనోహర్ రెడ్డి కావడం వల్లే పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆవిర్భవించిందన్నారు.



కాంగ్రెస్ వాళ్ళ మాయమాటలు నమ్మవద్దని మొండి చేయికి ఓటు వేస్తే తిరిగి కష్టాలు ప్రారంభమవుతాయ న్నారు. పెద్దపల్లిలో మనోహరన్న గెలుపు ఖాయమైందని సర్వేలన్నీ బారాసా వైపే ఉన్నాయన్నారు. గతంలో సాగునీరు తాగునీరుకి కష్టాలు ఉండేవని తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నీటి కష్టాలు తొలగి పోయాయన్నారు. తనకు మిలాన్ కలాకంద్ అంటే ఎంతో ఇష్టమని ప్రతి 15 రోజులకు ఒకసారి తప్ప కుండా తెప్పించుకొని తింటానన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికలు కారు గుర్తుకు ఓటు వేసి మనోహర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బోర్లకుంట వెంకటేష్ , సీనియర్ నాయకులు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, రైతు సమితి జిల్లా డైరెక్టర్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఏఎంసీ, పాక్స్ చైర్మెన్ లు,పట్టణాధ్యక్షులు, కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కో ఆప్షన్ లు, యువత అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతిని ధులు, మైనారిటీ యువకులు ,తో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

తెలంగాణ వీణ, మహబూబ్ నగర్ : 2008,2009లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల షాబజార్ లో చదువుకుని విద్యార్థులు ఆదివారం తమ పాఠశాలలో ఆత్మీయంగా కలుసుకున్నారు. దీంతో పాఠశాల వాతావర ణంలో ఒక్కసారిగా ఆనందాలతో వెల్లువిరి సింది. ఉపాధ్యాయులు మళ్లీ తమ పిల్లలను చూసి.. ఆనందించారు. విద్యార్థులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు చిన్ననాటి మధుర అనుభూ తులను గుర్తు చేసుకున్నారు. ఆ క్షణంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందభాష్పలతో తమను తాము మరిచిపోయి మళ్లీ పసిపిల్లల్లా కలిసి పోయారు.నాటి ప్రధానోపాధ్యాయులు సుదార్శన్, ఉపాధ్యాయులు, గిరిజ రమణ, అథిక్ అహ్మద్, ఆనంద్, మహ్మద్ ఘని, ఉపాధ్యాయురాలు అలివేలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కవయిత్రి అమీనా కలందర్ కూడా పాల్గొన్నారు. తను కూడా ఆ పాఠశాల పూర్వ విద్యార్థి కావడంతో ఆమెను తోటి విద్యార్థులు సన్మానించారు.







Published and printed by Vulloju Srinivas on behalf of sri veena Publications Printed at Telangana Veena Flat No: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra, Med Responsible for Selection of News Under the PRB Act) Phone Number: 040 3566 8720, RNI Reg No. TELTEL/12280 Reproduction in whole or in part without written